# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 29, మార్చి 2024    16 పేజీలు




రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 38

సహర్
ఉ॥ 04 : 55

## నేడు గుడ్ ఫ్రైడే



మధ్యపేజీలో...

## సుర్రుమంటున్న.. ఎండలు





2వ పేజీలో...

**కొత్తగూడెం - ప్రభాతవార్త:** భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు... ఎండలు మండిపోతున్నాయి. గత వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ఎండలకు వడగాలులు కూడా వీస్తుండటంతో మరింతగా ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవి కాలం ప్రారంభానికి ముందే ఇలే ఉంటే ఇక ఏప్రిల్, మే నెలలు, రోహిణి కార్తెలో ఎండలు మరీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రోహిణి కార్తె రాక ముందే ఎండలు ఇలా మండిపోతుంటే తర్వాత ఏ విధంగా ఉంటాయోనని భయాందోళన చెందుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఎండలు మండిపోతుండటంతో జనం తల్లడిల్లిపోతున్నారు. రోజూ 38 నుంచి 40 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఉంటోంది.

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, చిరువ్యాపారులు
- నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు
- 40 డిగ్రీలకు చేరిన ఎండలు

## కమలంతో సైకిల్ దోస్తీ!



- ఉమ్మడి జిల్లాలో మారనున్న సమీకరణలు
- బీజేపీకి మద్దతు ప్రకటించనున్న టీడీపీ

2వ పేజీలో...

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
ఊహించినట్లే తెలుగుదేశం పార్టీ బిజెపితో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో జతకట్టబోతోంది అంటున్నారు. కమలం పార్టీ పార్లమెంటు అభ్యర్ధికి బుధవారం తెదేపా నాయకులు మద్దతు ను, తెలిపే అంశంపై ఈ నెల 29న తెదేపా సమావేశం నిర్వహించి ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని తెలుగుదేశం శ్రేణులు కాంగ్రెస్ పార్టీ విజయానికి బహిరంగంగానే కృషి చేశాయి. ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ జెండాలతో పాటు సైకిల్ గుర్తు ఉన్న పసుపు పచ్చ జె ండాలు కూడా పెద్ద సంఖ్యలోనే కనిపించేవి. కాంగ్రెస్ అభ్యర్ధుల విజయోత్సవ ర్యాలీలో కూడా తెలుగుదేశం శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్న సందర్భం చూశాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తుమ్మల నాగేశ్వరరావు,

2 లో..

## డాక్టర్‌లు, ఇంజనీర్లుగా స్థిరపడేందుకు.. కఠోర శ్రమ!

- ఈఏపీ సెట్ కోసం గిరిబిడ్డలకు శిక్షణ
- గిరిజన గురుకులంలో ప్రత్యేక తరగతులు
- రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన 425 మంది గిరిజన బాలికలు
- నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన

**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిబిడ్డలు డాక్టర్‌లు, ఇంజనీర్లుగా స్థిరపడేందుకు కఠోన విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈఏపీ సెట్‌లో వారు రాణిచేందుకు నిష్ణాతులైన అధ్యాపకులు వారికి తరగతులు బోధిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భోధన తరగతులు ముమ్మరంగా జరుగుతున్నాయి. భద్రాచలం గిరిజన గురుకులంలో 50 రోజుల ఈఏపీ సెట్ తరగతుల కోచింగ్ క్యాంపు విజయవంతంగా సాగుతోంది. రాష్ట్ర నలుమూలల నుంచి 43 గిరిజన ఇన్స్టిట్యూషన్స్ నుంచి 425 మంది గిరిజన బాలికలు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. గురువారం వీరిని "ప్రభాతవార్త" పలకరించగా కోచింగ్‌కు సంబంధించి అనేక వివరాలను వెల్లడించారు.



## అక్రమార్కుల లీలలు..!



- రెవెన్యూ సహకారంతోనే ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి!
- చెరువుల కబ్జా! మాయాజాలం!
- అక్రమణకు అడ్డదారులు..
- అడ్డుకున్న గ్రామస్థులు
- 50 ఎకరాలకు పాస్‌పుస్తకాలు



మధ్యపేజీలో...

**కల్లూరు, ప్రభాతవార్త**
తల్లిలాంటి చెరువుకు కడుపు కోత. ఒకడు అమ్ముతాడు, ఒకడు కబ్జా చేస్తాడు. కొందరి అండదండలతో ఒకడు తనకు నచ్చినట్లు తవ్వుతాడు. అక్రమార్కుల బంధీలో ఉన్న చెరువులు ఇలా అనేక మోసాలకు పాల్పడుతున్నా ఎవరికి చెప్పుకోలేని చెరువుల ధీనగాధ. గతంలో చెరువులు, కుంటలు, స్థలాలు కబ్జామాటున దాగి ఉన్నాయని ఆలోచన చేసి చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు.

# సుర్రుమంటున్న ఎండలు..

(మొదటి పేజీ తరువాయి..)

గాలిలో తేమ శాతం తగ్గిపోవడంతో ఉక్కపోత వల్ల గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి ఆవరణలోని చెట్ల నీడను ఆశ్రయిస్తున్నారు. ఇళ్లల్లో ఫ్యాన్లు, కూలర్ గాలికి సైతం ఉక్కపోత తగ్గకపోవడంతో చల్లటి చెట్ల నీడకు చేరుతున్నారు. రోజువారి కూలీ పనులు చేసుకొని జీవించే వారు సైతం ఉదయాన్నే 6 గంటలకు పనులకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకల్లా తిరిగి వచ్చేస్తున్నారు.

**- ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు...**

ఎండలు మండిపోతున్నాయి... ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఒక్క గిరాకీ కూడా లేకపోయినా సరే చిరు వ్యాపారులు చెట్ల నీడన, గొడుగుల కింద ఇబ్బందులు పడుతూ మరీ వ్యాపారాలు చేయాల్సి న పరిస్థితి నెలకొ ంది. చేసేదేమీ లేక తలపై టవల్ కట్టుకొని పెద్దగొడుగు నీడగా ఏరానపరటు చేసుకొ ని తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఎండ వేడిమి ఉన్నా, వడగాలులు వీస్తున్నా సరే గొడుగు నీడనే కూర్చొని ఉదయం నుంచి సాయంత్రంవరకు వ్యాపారాలు చేసుకుంటున్నారు

**- నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు**

వేసవి ఎండలు ప్రారంభం నుంచి మరీ విపరీతంగా ఉండటంతో ప్రజలు బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. అత్యవసరం అయితే, మరీ తప్పనిసరి పరిస్థితుల్లో మా త్రం ప్రజలు బయటికి వస్తున్నాయి. ఉదయం 11 గంటల వరకు మాత్రమే ప్రజ లు నిత్యావసరాలు, ఇతరత్రా పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి వెంటనే తిరిగి వెళ్లి పోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రధాన రహదారులన్నీ నిర్మాను ష్యం గా మారుతున్నాయి. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు ఉపశమనం కోసం శీతల పానీ యాలు, కొబ్బరినీళ్లను తాగుతున్నారు. గత వారం రోజులుగా 38 నుంచి 40 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడం, అసలే సింగరేణి బొగ్గుగనుల ప్రాంతం కావడంతో ఎండలు మరింత సుర్రుమంటున్నాయి. రోహిణికి ముందే ఇలా ఉంటే ఇం కా రోహిణి కార్తెలో ఎండలు ఏ విధంగా ఉంటాయోనని ప్రజలు భయపడుతున్నారు.

# కమలంతో సైకిల్ దోస్తీ...!

(మొదటి పేజీ తరువాయి..)

పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క ముగ్గురు కూడా తెలుగుదేశం పార్టీ నేతలను కలుసుకొని వారికి కృతజ్ఞతలు చెప్పిన విషయం అందరికి తెలిసిందే. కాగా పార్లమెంటు ఎన్నికల్లో ఆ సీను మారిపోయింది. ఇప్పుడు అదే తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు బిజెపి అభ్యర్థి విజయంకోసం పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటిమిలో భాగస్వామి కావడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో బిజెపితో ఎన్నికల పొత్తు కుదుర్చుకున్న విషయం తెలిసిందే. పొత్తుల భాగంగా తెలంగాణలో కూడా ఆ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో బిజేపికి మద్దతు ఇస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బిజేపి అభ్యర్థికి ఆ పార్టీ నేతలు హామీ ఇవ్వడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. పొత్తుల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ కూడా ఎక్కడైనా అభ్యర్థులను నిలబెడుతుందా అనే చర్చ కూడా జరిగింది. అయితే దాదాపు బిజేపి తెలంగాణలోని అన్ని స్థానాలకు ఒకటి రెండు తప్ప అభ్యర్థులను దాదాపు ఖరారు చేసినందున, బిజేపి తెలుగుదేశం పార్టీకి కొన్ని స్థానాలను కేటాయించే అవకాశం లేదు. అయితే తెలుగుదేశం తాను సొంతంగా అభ్యర్థులను నిలబెట్టకపోయినా ఎన్డీయేలో భాగస్వామి అయినందున బిజేపికి మద్దతు ఇచ్చే నిర్ణయాన్ని తీసుకుంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయితే తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ఇంకా పార్టీ శ్రేణులకు పూర్తిస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకునే నిర్ణయంపై ఒక స్పష్టత ఇచ్చినట్లు సమాచారం లేదు. అయితే బిజేపికే తెలుగుదేశం మద్దతు ఉంటుందని చెప్పడానికి ఖమ్మంలో తెలుగుదేశం నేతలు బిజేపి నేతలతో కలిసి ఉండడం సంకేతంగా కొందరు భావిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం ఓట్లు కా ంగ్రెస్‌కు కాకుండా బిజేపికి వెళితే, ఆపార్టీకి ఓట్లశాతం కొంత తగ్గే అవకాశం ఉంది. అయితే ఇదే తరుణంలో సిపిఐ, సిపియంతో పాటుగా, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కూడా కాంగ్రెస్ మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. బిజేపిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని వామపక్షపార్టీల అజెండాకు అనుగుణంగా, ఆయా పార్టీల కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. అయితే సిపిఐ దాదాపు కాంగ్రె స్తో అవగాహన కుదుర్చుకుంటుందని ప్రచారం జరుగుతోంది.

సిపియం కూడా గత ఆసెంబ్లీ ఎన్నికల్లోను తమకు సీట్లు కేటాయించనప్పటికి తాముపోటీ చేయని అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లోను ఆయా పార్టీ లు కాంగ్రెస్‌కే మద్దతిస్తాయి అనేది పరిశీలకులు చెబుతున్నమాట. అయితే తెలుగుదేశం ఓట్లు బిజేపికి పూర్తిస్థాయిలో మారతాయా లేదా అనే దానిపై కూడా చర్చ జరుగు తుంది. మొత్తం మీద మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన సమీకరణలకు భిన్నంగా పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు ఉండబోతున్నాయని చెప్పవచ్చు.

# డాక్టర్‌లు, ఇంజనీర్లకై కఠోర శ్రమ ...!




**-గిరిజన గురుకులంలో ప్రత్యేక తరగతులు**

భద్రాచలం గిరిజన గురుకులంలో ఈఏపీ సెట్ ( ఇంజనీరింగ్ అగ్రికల్చరల్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) తరగతుల నిర్వహణ జరుగుతుంది. మార్చి 15న ఈ క్యాంపు ప్రారంభమైంది. కాగా మే 5 వరకు కొనసాగుతుంది. 50 రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణ శిభిరంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 43 గిరిజన విద్యాసంస్థల నుంచి 425 మంది గిరిజన బాలికలు హాజరవుతున్నారు. ఒక్కొక్క కళాశాల నుంచి ఎంపీసీకు చెందిన ఐదుగురిని బైపీసీకు చెందిన ఐదుగురిని ఈ క్యాంపుకు పంపించారు. వీరంతా ఆయా విద్యాసంస్థల్లో ఇంటర్‌లో టాపర్స్. బాలురకు శిక్షణ శిభిరం హైద్రాబాద్‌లోని హయత్‌నగర్‌లో జరుగుతుండగా, బాలికలకు మాత్రం భద్రాచలం గిరిజన గురుకులాన్ని ఎంపిక చేయడం గమనార్హం. రాష్ట్రంలోని 12 మంది నిపుణులైన ప్రభుత్వ అధ్యాపకుల చేత వీరికి శిక్షణ అందిస్తున్నారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులలో వీరికి తర్ఫీదునిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక తరగతులను బోధిస్తున్నారు. ప్రతి వారం వీకెండ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నారు. ఆబ్జెక్టివ్ మోడల్‌లో ప్రశ్నాపత్రాలను తయారు చేసి పరీక్షలు పెడుతున్నారు. హైద్రాబాద్ నుంచి సబ్జెక్టులో నిష్ణాతులైన వారిచే ప్రశ్నాపత్రాలు తయారు చేపించి గిరిజన పిల్లల విద్యా సామర్థ్యాలను పరీక్షిస్తున్నారు. వీరికి భద్రాచలం గిరిజన గురుకులంలో వసతి సౌకర్యంతో పాటు ఉచిత భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు. అల్పాహారాన్ని కూడా అందిస్తున్నారు. ఎంట్రన్స్ టెస్ట్ ఫీజును కూడా వీరికి ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ క్యాంపు ఇంచార్జ్‌గా భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపల్ ఎం.దేవదాసు వ్యవహరిస్తున్నారు. ఈఏపీ సెట్‌తో పాటు జేఈఈ మెయిన్స్, నీట్ శిక్షణా శిభిరం కూడా మరోవైపు కళాశాలలో నిర్వహిస్తున్నారు.

**-సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా : ఆర్.పవిత్ర**

మాది ఉట్నూరు గ్రామం అదిలాబాద్ జిల్లా. ఇంద్రవెల్లి గిరిజన గురుకులంలో ఎంపీసీ చదువుకున్నాను. నాకు నాన్న లేరు. అమ్మ చదివిస్తోంది. ఇక్కడ ప్రతి సబ్జెక్టు అర్థమయ్యేలా బోదిస్తున్నారు. తప్పకుండా నాకు సీట్ వస్తుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నవుతా ...

**-సివిల్ ఇంజనీర్‌గా స్థిరపడతా : వి.ప్రవల్లిక**

మాది సిరిసిల్లా జిల్లా వట్టిపల్లి గ్రామం. సారంపల్లి గిరిజన గురుకులంలో ఎంపీసీ చదువుకున్నాను. నాన్న రైతు. అమ్మ సర్పంచ్‌గా పనిచేసింది. బీటెక్ చేసి సివిల్ ఇంజనీర్ కావాలని ఉంది.

**-చెల్లి నేను ఇద్దరం కోచింగ్ తీసుకుంటున్నాం : కే.హాసీప్రియ**

మాది నాగూర్‌కర్నూల్ జిల్ల కల్వకుర్తి గ్రామం. అచ్చంపేట గిరిజన గురుకులంలో ఇంటర్ చదివాను. చెల్లి, నేను ఈ కోచింగ్ క్యాంపుకు హాజరయ్యాను. జేఈఈ మెయిన్స్ కూడా ప్రిపేర్ అవుతున్నాను. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడాలన్నది నా కోరిక.

**-ఐఐటీ సీటు సాధిస్తాను : కే.ఇందుమతి**

మహబూబ్‌నగర్ జిల్లా బోత్‌పూర్ గ్రామం మాది. గద్వాల గిరిజన గురుకులంలో ఎంపీసీ చదివాను. ఐఐటీ సీటు సాధించాలన్నదే నా లక్ష్యం.



అందుకోసమే కష్టపడుతున్నాను.

**-వ్యవసాయ అధికారిణి కావాలని : ఏ.శ్రీచందన**

జగిత్యాల జిల్లా భూషణరావుపేట మా గ్రామం. సిరిసిల్లలో చదువుకున్నాను. అమ్మానాన్న వ్యవసాయమే చేస్తున్నారు. అగ్రికల్చర్ బీఎస్సీ చేసి వ్యవసాయాధికారిణిగా స్థిరపడాలని ఉంది.

**-డాక్టర్ కావాలనే కోరిక : ఆర్.దివ్య**

మాది పిక్ల నాయక్ తండ, మిర్యాలగూడ జిల్లా. మిర్యాలగూడ గురుకులంలో బైపీసీ చదువుకున్నాను. అమ్మ నాన్న ఇద్దరు రైతులే. నీట్ సీటు కొట్టి ఎంబీబీఎస్ చేసి డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం.

**-తరగతులను చాలా బాగా బోధిస్తున్నారు: ఇర్పా సౌమ్య**

మాది ములుగు జిల్లా రంగాపూర్ గ్రామం. ఏటూరునాగారం గిరిజన గురుకులంలో ఇంటర్ బైపీసీ చదివాను. నాన్న లేరు, అమ్మ వ్యవసాయ పనులు చేస్తుంది. ఈ క్యాంపులో లెక్చరర్స్ తరగతులను బాగా బోధిస్తున్నారు. ఎంబిబిఎస్ సీట్ సాధించి డాక్టర్ అయి సమాజ సేవ చేయాలని ఉంది.

**-అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలని ఉంది: కోరం అశ్వంతి**

మాది జనగామ జిల్లా పాలకుర్తి గ్రామం. పాలకుర్తి గురుకులంలో ఇంటర్ బైపీసీ చదివాను, అగ్రికల్చర్ ఆఫీసర్‌గా స్థిరపడాలన్నదే నా లక్ష్యం.

**-కోచింగ్ క్యాంప్‌లో సౌకర్యాలు బేష్: ఈసం మాధవి**

మహబూబ్ నగర్ జిల్లా రంగప్పగూడెం మా గ్రామం. ఏటూర్‌నాగారం గురుకులంలో బైపీసీ చదువుకున్నాను. నాన్న రైతు. కోచింగ్ క్యాంపులో సౌకర్యాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. తప్పకుండా నీట్‌లో సీట్ సాధించి డాక్టర్ అయి సమాజ సేవ చేయాలన్నదే నా సంకల్పం.

**-బీఎస్సీ నర్సింగ్ చేయాలని: సోంబోయిన అఖిల**

మాది భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎలిచిరెడ్డిపల్లి గ్రామం. వైరా గిరిజన గురుకులంలో బైపిసి చదువుకున్నాను. బీఎస్సీ నర్సింగ్ బీఫార్మసీ చేసి స్థిరపడాలనే కోరిక.

**-ఈ శిక్షన శిబిరం బాగా ఉపయోగపడుతుంది: పూసం సరిత**

మాది అసిఫాబాద్ జిల్లా బుర్నూరు గ్రామం. జైనీర్ గిరిజన గురుకులంలో ఎంపీసీ గ్రూప్ చదువుకున్నాను. తప్పకుండా సీట్ సాధించి బీటెక్ కోర్స్ పూర్తిచేసి ఇంజనీరుగా స్థిరపడతా.

**-శిక్షణ శిబిరంకు రాష్ట్రవ్యాప్తంగా 425 మంది హాజరు**

**-తుమికి వెంకటేశ్వరరాజు, ఆర్సిఓ, గిరిజన గురుకులం**

భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఈఏపి సెట్ శిబిరానికి రాష్ట్రవ్యాప్తంగా 43 ఇనిస్ట్యూషన్స్ నుంచి 425 మంది గిరిజన బాలికలు హాజరవుతున్నారు. వీరికి 50 రోజులపాటు శిక్షణ ఉంటుంది. వీరు తమ తమ లక్ష్యాలను సాధించేలా ఇక్కడ బోధన జరుగుతుంది. బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత ఎం.దేవదాసు ఆధ్వర్యంలో నిష్ణాతులైన 12 మంది అధ్యాపకులతో బోధన జరుగుతోంది.

**-అన్ని సౌకర్యాలు కల్పించాం: ఎం.దేవదాసు, ప్రిన్సిపాల్**

ఈఏపీ సెట్ కోచింగ్‌కు వచ్చిన 425 మంది గిరిజన బాలికలకు అన్ని వసతులు కల్పించాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం రాత్రి భోజన సౌకర్యం ఏర్పాటు చేశాం. సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నాం. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు బోధనా తరగతులు జరుగుతున్నాయి. మార్చి 15 నుంచి మే 5 వరకు ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుంది.

# మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు, కొరియర్ అరెస్టు



**కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:** నిషేదిత సీపీఐ మావోయిస్టు ఏరియా కమిటీ మెంబర్, మావోయిస్టు కొరియర్‌లను ఈ నెల 27వ తేదీన జిల్లా పోలీసులు, 151 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్, 204 బెటాలియన్ కోబ్రా పోలీసులు దుమ్ముగూడెం మడలం ముల్కనపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహించిన సంయుక్త కూంబింగ్ ఆపరేషన్‌లో వారిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పరిధిలోని గంగలూరు పీఎస్ పుస్నార్ గ్రామానికి చెందిన పుట్టం మున్నా అలియాస్ పన్నాల్ (కిష్టారం ఎల్‌వోఎస్‌దళ డిప్యూటీ కమాండర్), ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరాపురం గ్రామానికి చెందిన జాడి పెద్దబాబు (మావోయిస్టు పార్టీ కొరియర్)లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు వివరాలను వెల్లడించారు. పుట్టం మున్నా అలియాస్ సన్నాల్ 2004వ సంవత్సరం నుంచి మావోయిస్టు పార్టీ ఆయుధ దళ సభ్యుడిగా పనిచేస్తున్నాడని, 2004-2006 కాలంలో గంగలూరు ఏరియా మిలీషియా సభ్యుడిగా, 2006-2007 కాలంలో గంగలూరు ఏరియా కమిటీ దళ సభ్యుడిగా, 2007 నుంచి 2011 మధ్య కాలంలో పామేడ్ ఏరియా కమిటీ దళ సభ్యుడిగా, 2011 నుంచి 2023 మధ్య కాలంలో మడవి హిడ్మా అలియాస్ సంతోష్ నాయకత్వంలో మావోయిస్టు బెటాలియన్ సభ్యునిగా పనిచేశాడు. 2022లో ఏసీఎంగా ప్రమోషన్ పొంది ఇప్పటి వరకు కిష్టారం ఏరియా ఎల్‌వోఎస్ డిప్యూటీ దళ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. అరెస్టు కాబడిన రెండో వ్యక్తి జాడి పెద్దబాబు గత మూడు సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం 1వ బెటాలియన్ మావోయిస్టులకు కొరియర్‌గా పనిచేస్తున్నాడు. ఇదనదరు నింధితుల వద్ద నుంచి ఒక బ్యాగు, పది జిలెటిన్ స్టిక్స్, రెండు ఎలక్ట్రికల్ డిటోనేటర్లు మావోయిస్టు కరపత్రాలు స్వాధీనం చేసుకోవడమైందని అన్నారు. అరెస్టు అయిన నింధితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో విద్యాశాఖాధికారులు

**- తప్పు అని తేల్చినా చర్యలకు ఆలస్యం ఏంటి -కాసుల కోసం బేరసారాలు కుదురుతున్నట్టు ఆరోపణలు**

**-ఉపాధ్యాయుల తీరుపై విసుగు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు-చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు సిద్ధం : విద్యార్థి సంఘాలు**

**చింతకాని, మార్చి 28, ప్రభాతవార్త** కళ్లకు కొట్టొచ్చినట్టు తప్పు అని విచారణలో తేల్చినా కాని చర్యలు తీసుకోకుండా ఆలస్యం వెనుక దాగి ఉన్న రహస్య మతలబు ఏంటో ఏమో తెలియదు కాని ఆంజనేయుడు పెళ్లి ఎప్పుడంటే రేపే అన్న చందంగా ఉంది విద్యార్థుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాశాఖాధికారులు తీరు ఉంది. నిర్లక్ష్యపు నీడలో మాముళ్ల కోసం ఎదురు చూస్తున్నారేమో తెలియదు కాని 15 రోజులు గడుస్తున్నా గాని ఇంత వరకు చర్యలు తీసుకున్న పాపాన పోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తిమ్మినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో తరగతి గదులు, టాయిలెట్ రూములు కడిగిస్తున్న సందర్భంలో ఇదేమీ దౌర్భాగ్యం.. పని మనుషులా.. విద్యార్థులా అనే శీర్షికన వార్త జాతీయ పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన మండల విద్యాశాఖాధికారులు ముమ్మాటికి తప్పేనని, విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించడం ఏంటని సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేశారు. ఉపాధ్యాయుల తీరు తప్పు అని తేల్చి నివేదిక అందజేసి 15 రోజులు గడుస్తున్నా గాని సంబంధిత ఉపాధ్యాయులపై ఇంత వరకు చర్యలు తీసుకోకపోగా రేపు మాపు అంటూ కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చింతకాని మండలం తిమ్మినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఇంత వెట్టి చారికి చేయించి దౌర్భగ్యంగా దారుణానికి పాల్పడిన గానీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులే నిర్లక్ష్యపు నీడలో మాముళ్ల కోసం ఎదురు చూస్తున్న దుస్థితి నెలకొదంటే ఇంకెవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉందని తల్లిదండ్రులు మండి పడుతున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించి పని మనుషుల్లా వాడుకుంటున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పేద ముస్లీంలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని చౌదరి హోటల్ రోడ్డులోని జమాది ఇస్లాం హిందూ సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లీం కుటుంబాలకు నిత్యవసర సరుకలను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో కులమతాలకు అతీయుతంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. నెల రోజుల పాటు ముస్లీం సోదర, సోదరి మణులు అత్యంత భక్తి శ్రద్దలతో చేసే పూజా కార్యక్రమాలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని వారి పట్ల అల్లా ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా రాఘమయి ఆల్లాను కోరారు. రంజాన్ మాసం సందర్భంగా జమాది ఇస్లాం హిందూ సత్తుపల్లి శాఖ వారు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు మందుకు వచ్చి పంపిణీ చేయడాన్ని ఆశాఖను ఎమ్మెల్యే రాఘమయి అభినందించారు. ఆదే మాసంలో క్రైస్తవ సోదర, సోదరిమనులు ఏసుక్రీస్తును అ త్యంత భక్తి శ్రద్దలతో ప్రార్ధిస్తారని క్రైస్తవ సోదర, సోదరిమనులకు కూడా ఏసుక్రీస్తు ఆశీస్సులు ఉండాలని ఆమె వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు మరియు ఎండి. కమల్ పాషా, క్రైస్తవ నాయకులు అలవాల ప్రభాకర్, జమాది ఇస్లాం హిందూ కమిటీ మరియు ముస్లీం మహిళా కమిటకీ సభ్యులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు


### ట్రాక్టర్ రోటవేటర్ కింద పడి రైతు మృతి

**మధిరరూరల్, మార్చి 28, ప్రభాతవార్త:**



ట్రాక్టర్ రోటవేటర్ కింద పడి ఓ రైతు మృతిచెందిన సంఘటన మధిర మండలంలోని నిధానపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన ప్రకారం... నిధానపురం గ్రామానికి చెందిన అమరవాది నర్సిరెడ్డి(55) ఓ రైతు పొలాన్ని కౌలుకు తీసుకొని మిర్చి పంటను సాగుచేశాడు. తాను సాగుచేసిన మిర్చి పంట పూర్తికాగా వ్యర్థాలను తొలగించడానికి రైతు ట్రాక్టర్ రోటవేటర్‌తో దున్నుతున్నాడు. ఇదే సమయంలో రోటవేటర్‌లో చెత్త ఇరుక్కుపోవడంతో దాన్ని తొలగిస్తుండగా ప్రమాదవశాతూనత రోటవేటర్‌లో పడి అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### అవెన్యూ ప్లాంటేషన్‌కు అగ్ని ప్రమాదం 40చెట్లు దగ్ధం



**కారేపల్లి,మార్చి 28, ప్రభాతవార్త :** సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ మధ్య గల పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగని అగ్ని ప్రమాదంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబందించి 40మొక్కలు కాలిపోవడంతో పాటు 2పెద్ద చెట్లు కూడా నిప్పంటుకున్నాయి. రహదారి పక్కన చెత్తా చెదారంకు నిప్పంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. మిగతా చెట్లను రక్షించే క్రమంలో అగ్ని మాపక కేంద్రంకు సమాచారం అందివ్వగా సిబ్బంది ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు.

### అగ్ని ప్రమాదానికి గురై కిరాణం షాప్ దగ్ధం



**కారేపల్లి,మార్చి 28, ప్రభాతవార్త :** సింగరేణి మండలం చర్లపల్లి గ్రామంలో జరిగని అగ్ని ప్రమాదంలో కిరాణం షాపు దగ్దం కాగా సుమారు రూ. 2లక్షల ఆస్తీ నష్టం వాటిలింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. చల్లపల్లి గ్రామానికి చెందిన వల్లభనేని రమేష్‌కు చెందిన కిరాణం దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయిల్ ఫ్యాకెట్లు ఫ్యాన్సీ ఐటమ్ ఇతర సామాన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న కారేపల్లి ఆర్ఐ జార్జీ సంఘటన స్దలానికి వెళ్ళి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని పంచనామ నిర్వహించారు. మంటలు ఆరకపోవడంతో అగ్ని మాపక కేంద్రానికి సమాచారం ఇచ్చిన సాయంత్రం 7గంటల వరకు ఫైర్ ఇంజన్ రాలేదు.




# యువత క్రీడల్లో రాణించాలి

**-యువత సన్మార్గంలో పయనించాలి**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




యువత క్రీడల్లో రాణించాలని, సన్మార్గంలోనే పయనించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగింపు కార్యక్రమానికి కే.వీరభద్రాపురం గ్రామంలో ముఖ్య అతిధిగా డా.తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. యువత క్రీడలు, విద్యలో రాణించాలని, తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి డీ.కొత్తూరు టీంకు, రెండవ బహుమతి కే.మారేడుబాక, మూడవ బహుమతి అంజుపాక, నాలుగవ బహుమతి సుబ్బారావుపేట టీంలు అందుకున్నాయి. పలువురు మాజీ సర్పంచ్‌లు, గ్రామపెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాచలం తాతగుడి సెంటర్ వాస్తవ్యులు గొండెల వెంకటేశ్వరరావు, రత్నకుమారి దంపతులు రూ.2లక్షల విరాళాన్ని సమర్పించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేదపండతులు వేదాశీర్వచనం అదజేశారు.

## చలివేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద ఓం శ్రీసాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా గురువారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కొండశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు రత్నం రమాకాంత్, నర్రా రాము, జాయింట్ సెక్రటరి బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎం.డీ.నవాబ్, కార్మిక శాఖ అధ్యక్షుడు చుక్క సుధాకర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, యూత్ ఉపాధ్యక్షుడు పుల్లగిరి నాగేంద్ర, మహిళా నాయకురాలు కేతినేని లలిత, మానే కమల, ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అమ్మకోసం కార్యక్రమం ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం నర్సాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రసవా నంతరం బాలింత తల్లులను పరీక్షించి వారికి తగిన జాగ్రత్తలు సూచనలు ఇచ్చేందుకు అమ్మకోసం అనే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి మాట్లాడుతూ .. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ప్రసవానంతరం తల్లులకు జాగ్రత్తలు, వాళ్ళు ఎదుర్కొనే సమస్యల గురించి తగు సూచనలు, సలహాలు అందించడం కోసం అమ్మకోసం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. జిల్లా మాతా ఆరోగ్య పోషణ ప్రోగ్రాం అధికారి డా.చైతన్య ఆదేశాలతో ఈ కార్యక్రమం ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పలువురు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలి -సీఐటీయూ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ కోరింది. గురువారం భద్రాచలం లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఇటీవల నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 73వ షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలను సవరిస్తూ చేసిన జీవో పారదర్శకంగా లేదని, మార్కెట్ ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూపొందించలేదని సీఐటీయూ, అనేక కార్మిక సంఘాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నటువంటి కనీస వేతనం రూ.26వేలు ప్రకటించకుండా పాత జీవోల ప్రకారం నూతన వేతనాన్ని ప్రకటించడం సరికాదని ఈ వేతన సవరణ ఈ నెల 31 వరకు ప్రభుత్వం సమయం ఇచ్చినందున సంబంధిత కార్మికులతో వ్యక్తిగత ధరఖాస్తులు తీసుకుని భద్రాచలం లేబర్ ఆఫీసర్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సారెడ్డి, సీఐటీయూ పట్టణ నాయకులు నగరికంటి నాగరాజు, పారెల్లి సంతోష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు గ్రామం వద్ద నూతనంగా నిర్మించే శ్రీఅభయాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి బుధవారం శాస్త్రయుక్తంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసింహా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు. వేదపండితులు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపెద్దలు బత్తుల శోభన్ బాబు, బండారు వెంకటేశ్వరరావు, బత్తుల సాయిబాబు, వల్లపు అప్పారావు, బండారు మురళికృష్ణ, బత్తుల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీయం మండల కార్యదర్శిగా మచ్చా రామారావు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం బీఎస్ రామయ్య భవనంలో సీపీయం పార్టీ మండల కమిటీ సామవేశం మచ్చ రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీయం పార్టీ జిల్లా సెక్రటరి అన్నవరపు కనకయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ మచ్చ వెంకటేశ్వర్లు, చర్ల మండల ఇంచార్జ్ కే.బ్రహ్మాచారి హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల పార్టీ సెక్రటరిగా ఉన్న కారం నరేష్ రిలీవ్ అయినందున నూతన మండల కార్యదర్శిగా మచ్చా రామారావును మండల కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకుంది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ... రానున్న ఎన్నికల్లో బీజేపీ ఓడించడమే సీపీయం కర్తవ్యంగా కార్య కర్తలు పనిచేయాలని కోరారు. మండల కమిటీ సభ్యులు కారం నరేష్, బందెల చంటి, పొడుపు గంటి సమ్మక్క, పామర్ బాలాజీ సింగ్, శ్యామల వెంకట్, తాటి నాగమణి, దొడ్డి హరినాగవర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగవెల్లి తెప్పోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారికి నాగవెల్లి తెప్పోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని సున్నంబట్టి గ్రామంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. కాగా గురువారం నాగవల్లి తెప్పోత్సవ కార్యక్రమాన్ని సమీప పవిత్ర గోదావరి నదిలో నిర్వహించారు. ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని నాగవెల్లి తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు వీరయ్య, గ్రామపెద్దలు కొండా కృష్ణ, అర్జున్, నాగరాజు, ప్రభాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పొరుగు రాష్ట్రాల అధికారుల సహకారంతో మత్తు పదార్థాల దిగుమతిని నిలువరిస్తాం

**-ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు కృషి**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి**

సారపాక, ప్రభాతవార్త :




రాబోయే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బోర్డర్ కో.ఆర్డినేషన్ మీటింగ్ సారపాక ఐటీసీ పేపర్ బోర్డ్ ప్రాంగణంలో మయూరి సమావేశ మందిరంలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ .. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల సహకారంతో తెలంగాణలోకి మద్యం, నాటుసారాయి, గంజాయి లాంటి మత్తు పదార్థాలు దిగుమతి కాకుండా చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు, అదేవిధంగా తాత్కాలిక బోర్డర్ చెక్‌పోస్టుల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న చెక్‌పోస్టులను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల అధికారులతో కలిసి సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గణేష్, ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్యచందర్‌రావు, ఏలూరు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెడెంట్ రామకృష్ణ, సుక్మా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గజేందర్, బీజాపూర్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాథోడ్, అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాహుల్, కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంఎడంట్ కరంచంద్, భద్రాచలం ఎస్‌హెచ్‌వో రహిమున్నీసాభేగం, కొత్తగూడెం డీటీఎఫ్ సీఐ సాంబమూర్తి, జంగారెడ్డిగూడెం ఎస్ఈబీ సీఐ పట్టాభి, చింతలపూడి ఎస్ఈబీ సీఐ ప్రసాద్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఇండ్లస్థలాలపై గద్దల కన్ను

## 15ఏళ్ల కిందట పేదలకు పట్టాలిచ్చిన ప్రభుత్వం
## బైపాస్ రోడ్డు ప్రతిపాదనతో ఆస్థలాలకు రెక్కలు
## ఆస్థలాలను నొక్కేందుకు రియల్టర్ల పన్నాగం

(మధిరరూరల్-ప్రభాతవార్త):
రెక్కాడితేగానీ, డొక్కాడని నిరుపేదలు వారు... కూటికి, గూటికి నోచుకోని ఆపేదలకు గత ప్రభుత్వం ఇండ్లస్థలాలను కేటాయించి పట్టాలిచ్చింది. ఇండ్లు కట్టుకొనే స్తోమత లేకపోవడంతో ఆపేదలు ఆస్థలాలను అలాగే వదిలేశారు. కొంతమంది ఆస్థలాల్లో ఇళ్లు కట్టుకోకపోవడంతో అవి పడావుగా పడి ఉన్నాయి. ఇదే అదునుగా చూసి రియల్టర్లు ఆస్థలాలపై కన్నేశారు. కటోచేస్తే.. ఇప్పుడు అక్కడ







బైపాస్ రోడ్డు ప్రతిపాదన రావడంతో ఆస్థలాలకు రెక్కలు వచ్చాయి. దీంతో రియల్టర్లు ఆపేదల నుంచి తక్కువ ధరకు స్థలాలను కొనుగోలు చేసి నకిలీ ఇండ్లపట్టాలు సృష్టించి కన్నేశారు. దీంతో బాధితులు ఏం చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు.

**ఈస్థలాలు తమవేమంటున్న బాధితులు...**

మధిర మునిసిపాలిటీ పరిధిలో రెండో వార్డులో గల ముస్లిం కాలనీలో గత పదేళ్ల క్రితం నిరుపేదలకు 163 సర్వే నెంబర్లోగల 19ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చారు. కానీ.. ఆస్థలాల్లో తాగునీరు, కరెంట్, రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎవరూ ఇండ్లు నిర్మించుకోలేదు. కొంతమందికి స్థలాలు కూడా చూపించకపోవడంతో తమ స్థలాలు ఎక్కడున్నాయో తెలియక అయోమయ పరిస్థితిలో కొన్ని సంవత్సరాలు గడిచాయి. ఆతర్వాత ఐదు సంవత్సరాలపాటు ఎవరూ ఇండ్లు నిర్మించుకోకపోవడంతో అక్కడ ఖాళీగా ఉన్న అదే సర్వే నెంబర్లో కొంతమందికి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపడం మరిచారు. బాధితులు ఎన్నిసార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా స్థలాలు చూపించకపోవడంతో విసుగుచెంది వారు కూడా వదిలేశారు. గతంలో తమకు ఇండ్లపట్టాలు ఇచ్చారని అవి తమవేమంటూ కొంతమంది బాధితులు పేర్కొంటున్నారు.

**బైపాస్ రోడ్డు ప్రతిపాదనతో ఆస్థలాలకు రెక్కలు...**

ఇదిలా ఉంటే కొంతమంది బాధితులకు పట్టాలు ఇచ్చారు. ఈ తరుణంలో ఆత్కూరు నుంచి నిధానపురం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దీంతో ఆస్థలాలకు రెక్కలు వచ్చాయి. దీంతో కొంతమంది వ్యక్తులు దొంగపట్టాలు సృష్టించి ఈ స్థలాలు మావేనంటూ కొత్త దందాకు తెరలేపారు. ఇప్పటికీ కొంతమంది బాధితులు తమ స్థలాలు ఎక్కడా ఉన్నాయో తెలియక అయోమయానికి గురవుతున్నారు. కొంతమంది ఇదే అదునుగా ఎటువంటి పట్టాలు లేకపోయినా మా స్థలాలు ఇక్కడ ఉన్నాయని చిన్నపాటి షెడ్లు వేసుకుంటున్నారు. అసలైన పట్టాదారులు వస్తే ఇవి మా స్థలాలు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో కొంతమంది రాజకీయ నాయకులు కల్పించుకొని సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా దీని పక్కనే ఉన్న 53సర్వేనెంబర్లో కూడా ప్రభుత్వం పేదలకు ఇండ్లస్థలాలు ఇస్తే చాలామంది వాటిని విక్రయించుకున్నారు. అంతేకాకుండా కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకున్నారు. 53సర్వేనెంబర్లో 411.20కుంటల ప్రభుత్వ భూమి ఉండగా ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు, వందపడకల ఆసుపత్రి పోగా మిగతా భూమి అన్యాక్రాంతమైంది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. 53సర్వేనెంబర్లో మధిర పెద్ద చెరువు చుట్టూప్రక్కల ఉన్న భూమిని చాలా సంవత్సరాల నుంచి ఆక్రమించుకొని క్రయవిక్రయాలు జరుపుతున్నారు. కానీ అసలైన పేదలకు ఎటువంటి భూమి లేదు. 163, 53సర్వేనెంబర్లలో కొంతమంది మధ్యవర్తులు స్థలాలను ఆక్రమించి అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కొంతమంది ఆర్థిక బలమున్న పెద్ద తలకాయాలు 53సర్వేలో ఉన్న పెద్ద చెరువు కాల్వను కొంతమేరకు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ దందాకు తెరలేపడం విశేషం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి 53,163సర్వేనెంబర్లలో పేదలకు కేటాయించిన స్థలాలను సర్వే చేసి అసలైన పేదలకు స్థలాలను పంచాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కృష్ణాపురం విద్యార్థిని



మధిరరూరల్, మార్చి 28, ప్రభాతవార్త:
జాతీయస్థాయి 33వ సబ్‌జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని బొల్లెద్దు హనీ ఎంపికైనట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ దానయిగూడెం పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈనెల 31 నుంచి ఏప్రిల్ 3వతేదీ వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగనున్న 33వ సబ్‌జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరఫున హనీ పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా హనీని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామప్రజలు అభినందించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంఈవో ప్రభాకర్



మధిరరూరల్, మార్చి 28, ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను గురువారం ఎంఈవో వై.ప్రభాకర్ సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నాలుగు ఫ్యాన్లు, నాలుగు ట్యూబ్‌లైట్లు, ఛార్జింగ్ పెట్టేందుకు సాకెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. మరుగుదొడ్లు ఏర్పాటుచేసి అందులో నీటి సౌకర్యం కలిపించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు కలిపించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాథమిక పాఠశాలకు రూ.25వేలు, ఉన్నత పాఠశాలకు రూ.లక్ష అడ్వాన్స్‌గా మంజూరు చేయటం జరిగిందని వివరించారు.

## సాగర్ నీటి నిల్వలు తెలియకుండా జడ్పీ చైర్మన్ మాట్లాడుతున్నారు

*మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు*

బోనకల్, మార్చి 28, ప్రభాతవార్త:
బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పంటలు ఎండిపోయి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుంటే ఐదేళ్లుగా జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో ఉండి ఏ నాడు మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పలకరించ లేదని, పంటలు పరిశీలించలేదని, కాని నేడు ఆయన ఎండిపోతున్న పంటలు పరిశీలించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. సాక్షాత్తు ఒకప్పటి సిఎం, ప్రస్తుత బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్ బోనకల్ మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించి వెళ్లి ఎకరాకు 10000 నష్టపరిహారం అందిస్తామని రైతులను బిఆర్ఎస్ మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. మీరు అన్నట్టుగా మండలంలో మొక్కజొన్న నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు అందించినట్టు మీరు నిరూపిస్తామంటే బహిరంగంగా దాన్ని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు. వర్షాలు లేక సాగర్ నీటి సామర్థ్యం తగ్గిపోయిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిందే. వ్యవసాయ శాఖాధికారులు రైతులకు మినుము, పెసరలాంటి పంటలు వేసుకోవాలని సూచించినా కొంతమంది రైతులు వారికి ఉన్న బావులు, బోర్లతో మొక్కజొన్నను సాగు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు చేస్తామంటున్నట్టుగానే అందజేశామని అన్నారు. ఎర్రుపాలెం, మధిర మండలాలకు సాగర్ నీటి కొరత లేకుండా మల్లు భట్టి విక్రమార్క కృషితోనే రెండోజోన్‌లోకి ఆ రెండు మండలాలను తీసుకు రావడం జరిగిందన్నారు. అందుకు గానే తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 800 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన విషయం గుర్తు చేశారు. అప్పుడు ఇప్పుడు రైతును రాజు చేసేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని కీర్తించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బిఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందని అన్నారు. ఆలెడి రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను ప్రజలు తరిమి కొట్టారని పేరుమార్చుకొన్న బిఆర్ఎస్‌కు కూడా అదే గతి పడుతుందన్నారు. ఎలక్షన్ కోడ్ అనంతరం ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# ప్రధాన ఆస్పత్రిలో సీపీఆర్‌పై శిక్షణ





**కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:** అత్యవసర చికిత్స అయిన బీఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్టు), ఏఎల్‌సీఎస్ (అడ్వాన్స్ ట్రామా లైఫ్ సపోర్టు), సీపీఆర్ (కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్)పై అవగాహన కల్పించేందుకు కొత్తగూడెం రీజియన్‌లోని కార్పోరేట్, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు ఏరియాల సింగరేణి ఆస్పత్రుల వైద్యులు, స్టాఫ్ నర్సులు, వార్డు అసిస్టెంట్లకు శిక్షణ నిర్వహించారు. స్థానిక సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో జీవీకే ఫౌండేషన్ ఈఎంఆర్ఐ హైదరాబాద్ డాక్టర్లచే రెండు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. జీఎం హెచ్ఆర్‌డీ వెంకటేశ్వర్లు,చ సీఎంవో సుజాత, ఏసీఎంవో విక్టర్ వందనం, మట్రోన్ మిస్ శాలే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల ఆస్పత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డు అసిస్టెంట్‌లకు సీఎండీ బలరాం ఆదేశాల మేరకు అత్యవసర సమయాల్లో అందించాల్సిన వైద్యం గురించి అవగాహన కల్పించారు. ఈ రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతుల్లో వివరించే అత్యవసర చికిత్స అంశాలపై మంచి అవగాహన పెంపొందించుకొని అత్యవసర సమయాల్లో రోగులకు మంచి వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్ఐ వైద్యులురవీన్, జావీద్, సతీష్, మధుసూధన్, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వార్డు అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను తక్షణమే సవరించాలి

**కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను తక్షణమే సవరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. రూ.26 వేల కనీస వేతనం నిర్ణయం చేయాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శర్ఫుద్దీన్‌కు కార్మికుల వ్యక్తిగత ధరఖాస్తులను అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 10 నుంచి 30వ తేదీ వరకు కనీసవేతనం డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పెట్రోల్ బంక్, షాప్ ఎంప్లాయిస్, సెక్యూరిటీ సర్వీసెస్, ఆటో మొబైల్, ఇంజనీరింగ్, సినిమా ఇండస్ట్రీస్ అన్నింట్లో తిరుగుతూ కార్మికులను కలుసుకొని వారితో మాట్లాడటం జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమ అభ్యంతరాలను తెలియజేస్తూ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కి అందజేస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రతినిధి బృందం తరపున అర్జున్, దొడ్డా రవికుమార్, సత్య, భూక్యా రమేష్‌లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు..

## - లోన్లు ఇప్పిస్తామని చెప్పి అమాయకులకు గాలం- ఇలాంటి ట్రాప్‌లో ఎవరూ పడొద్దు : జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:** ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల నగదును కాజేస్తూ సైబర్ నేరగాళ్లు విలాసవంతమైన జీతాలను గడుపుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధంగా సైబర్ నేరాలకు నేరగాళ్లు ముందుగా కొంత మంది అమాయకుల పేర్ల మీద బ్యాంకు ఖాతాలను తెరిచి సైబర్ నేరాల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును ఆ ఖాతాలలో జమ అయ్యేలా చేస్తున్నారు. దర్జాగా ఒక ప్రాంతంలో కూర్చొని స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అమాయకులను మెసేజ్‌లు, ఫోన్ చేస్తూ అత్యాశకు గురిచేస్తూ వారి బ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును సులభంగా కాజేస్తున్నారని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల పేర్లతో బ్యాంకు ఖాతాలను తెరిచి వారికి తెలియకుండానే వారి అకౌంట్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును ఇటీవల ఇల్లెందు పోలీసులు రట్టు చేశారని అన్నారు. సుదాకర్ అనే వ్యక్తి అశోక్ గుప్తా అను మరోవ్యక్తితో కలిసి దుబాయ్ నుంచి ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన తన బావమరిది కస్యా చినబాబు అలియాస్ హర్షాకు ఫోన్ చేసి ట్రేడింగ్ చేయడానికి ఒక కరెంట్ బ్యాంకు ఖాతఆ కావాలని చెప్పాడు. ఆ ఖాతాను తెరిచి ఇచ్చినందుకు రూ.50 వేలు ఇస్తానని చెప్తాడు.



గాంధీచౌక్ ఖమ్మం హెచ్‌డీఎఫ్‌సీ బానయంకులోలోన్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న కస్యా చిన్నబాబు అలియాస్ హర్ష ఆశపడి ముందుగా తన భార్య ప్రియాంక పేరు మీద బ్యాంకు ఖాతాను తెరిచి వివరాలను ఇస్తాడు. అనంతరం మరికొంత కాలానికి అశోక్ గుప్తా మరలా హర్షకి ఫోన్ చేసి మరో ఐదు బ్యాంకు ఖాతాలు కావాలని చెప్పడంతో తన భార్య స్నేహితులైన చైతన్య అనే వ్యక్తికి చెప్పి అతనికి డబ్బు ఆశ చూపడంతో అతను తనకు తెలిసిన డ్వాక్రా మహిళలు ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున లోన్ ఇప్పిస్తామని చెప్పి ఖమ్మం గాంధీచౌక్‌లో బ్యాంకు ఖాతాలను తెరిపించిన హర్ష ద్వారా సుధాకర్, అశోక్ గుప్తాలకు ఖాతాల వివరాలను అందిస్తాడు. అందుకు గాను హర్ష చైతన్యకు రూ.లక్ష నగదును ఇచ్చాడు. బ్యాంకు ఖాతాలను తెరిచిన ఐదుగురు మహిళలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున చైతన్య రూ.75 వేలు వారికి ఇచ్చి మిగతా రూ.25 వేలను అతను తీసుకుంటాడు. ఈ ఐదు బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఏటీఎం కార్డుల వివరాలను కూడా దుబాయ్‌లో ఉన్న అశోక్ గుప్తాకు పంపించారు. అసలు అమాయకుల బ్యాంకు ఖాతాలతో ఏమీ చేస్తున్నారో అని పోలీసులు ఆరా తీయగా దుబాయ్ కేంద్రంగా అశోక్ గుప్తా, సుధాకర్‌లు ఇండియాలోని పలు వ్యాపారులను ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్‌లతో పెట్టుబడి పెడితే వారి నగదుకు చాలా రెట్లు కలిపి ఇస్తామని మాయమాటలు చెప్పి వారు జమ చేసే నగదును ముందుగానే ఓపెన్ చేసి అమాయకుల ఖాతాల్లో జమ చేయించేవారు. అనంతరం ఈ ఖాతాల్లోని నగదును దుబాయ్‌కి బదిలీ చేయించుకొని అక్కడ విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. గతంలో ఇదే తరహాలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడిన అశోక్ గుప్తా, సుధాకర్‌లపై హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు గుర్తించడం జరిగింది. ప్రస్తుతం ఈ కేసుతో సంబంధం ఉన్న నింధితులను ఇల్లెందు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కార్మికుల సమస్యలపై మంత్రిని కలిసిన రజాక్



**కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై ఐటీ శాఖా మంత్రి శ్రీధర్‌బాబు, సీఎండీ బలరాం నాయక్‌లను ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సంజీవరెడ్డిలు కలిశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలు ముఖ్యంగా కార్మికుల సొంతింటి కల పెర్క్స్ మీద ఇన్‌కం ట్యాక్సు రద్దు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లాంటి వాటిపై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండాకొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేసి సింగరేణి వ్యాప్తంగా నూతన ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు రాష్ట్ర మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌గా నియమించేందుకు సహకరించిన ప్రెసిడెంట్ సంజీవరెడ్డిని కలిసి ఏరియా తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ధర్మపురి కాంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, ఆల్బర్ట్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, భీముడు, క్రాంతి కుమార్, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

# డీవైఎస్‌వోను కలిసిన కాశీహుస్సేన్



**కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 28 - ప్రభాతవార్త:** జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి డీవైఎస్‌వో పరంధా మరెడ్డిని రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. క్రీడాకారుల వివరాలు, వారు పాల్గొన్న వివిధ స్థాయిల రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల వివరాలను డీవైఎస్‌వోకు తెలిపారు. జిల్లాలో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రెజ్లింగ్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటప్రసాద్, నవీన్, జంపన్నలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ బాధితునికి అప్పగింత

**తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త**



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి జానకి ఇటీవల తన ఫోన్‌ను పోగొట్టుకోగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే తల్లాడ పోలీస్‌లు ట్రేస్ అవుట్ చేసి తిరిగి ఫోన్‌ను బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై బి. కొండలరావు మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 10 సెల్ ఫోన్లు పట్టుకుని బాధితులకు అందించినట్లు ఎస్సై తెలిపారు.

# పాపకొల్లు అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు

*జూలూరుపాడు, ప్రభాతవార్త:*
మండలంలోని పాపకొల్లు అటవీ ప్రాతంలో మంటలు అంటుకోవడంతో అడవి తగలబడింది. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు మంటలను వ్యాప్తి చెందిన ప్రదేశానికి వెళ్లి ఆర్పు ప్రయత్నం చేశారు. అయితే అడవిలో మంటలు కాకతాళికంగా అంటుకున్నాయా, కావాలనే కొందరు మంటలు పెట్టారా అనే విషయంపై చర్చ జరుగుతోంది. అయితే మంటలు కావాలని కొందరు అటవీ ప్రాంతాన్ని ఆక్రమించాలనే ఉద్దేశంతో మంటలు పెట్టి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ





విషయమై జూలూరుపాడు ఫారెస్టు రేంజ్ అధికారి ప్రసాద్‌రావు వివరణ కోరగా... కొందరిపై అనుమానితులుగా జూలూరపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చామని విచారణ జరుగుతుందని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ విచారణ జరిగిన తర్వాత ఆగంతకుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని మండల ఫారెస్టు రేంజర్ ప్రసాదరావు తెలియజేశారు.

## కొత్తగూడెం బార్ అధ్యక్షుడిగా లక్కినేని



*కొత్తగూడెం లీగల్, మార్చి 28 - ప్రభాతవార్త:*
జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా లక్కినేని సత్యనారాయణకు 108 ఓట్లు పోలవగా అనుబ్రోలు రాంప్రసాదరావుకు 102, టి.శివారెడ్డికి 10 ఓట్లు, ఎన్‌వీ రాజేష్‌కు 3 ఓట్లు, ప్రధాన కార్యదర్శి పదవికి ఎంఎస్‌ఆర్ రవిచంద్రకు 173 ఓట్లు రాగా పి.శ్రీనివాసరావుకు 50 ఓట్లు పోలయ్యాయి. 123 అధిక ఓట్లు రాగా ఎంఎస్‌ఆర్‌రవిచంద్ర గెలుపొందారు. మహిళా రిప్రజెంటేటీవ్ పోటీలో నల్లమల ప్రతిభ 141 ఓట్లతోగెలిచారు. బార్ అధ్యక్షుడిగా లక్కినేని సత్యనారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల అధికారిగా పలివెల గణేష్‌బాబు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా గాదె సునంద, పాండురంగ విఠల్, షేక్ అంకుష్‌బాషలు వ్యవహరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు లక్కినేని గెలుపై హర్షం వ్యక్తం చేశారు.

## ముగిసిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్



*కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 28 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ గ్రౌండ్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 2024 ఛాంపియన్ కప్‌లో భాగంగా నిర్వహించిన పోటీలు గురువారంతో ముగిశాయి. మొదటి బహుమతి భద్రాచలం ఫ్రెండ్స్ 11 టీమ్‌కు రూ.30 వేలు నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన రామవరం సాధన టీంకు రూ.20 వేలు నగదు బహుమతిని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్, వీరస్వామి, తోటరాజు, రాకేష్, తరుణ్, రాజేష్, వసీం, నవీన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీజేపీ గెలుపు... అభివృద్ధికి మలుపు

## - ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర

*కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:*
భారతీయ జనతాపార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తాండ్ర వినోద్‌రావును జాతీయ పార్టీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ సుజాతనగర్ మండలం నాయకులగూడెం వద్ద ఆయనకు కార్యకర్తలతో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీఈ ద్వారా నాయకులగూడెం నుంచి చుంచుపల్లి మీదుగా కొత్తగూడెం, గణేష్ టెంపుల్, దుర్గా టాకీస్ మీదుగా జిల్లా పార్టీ కార్యాలయానికి



చేరుకున్నారు. దారిపొడవునా వినోద్‌రావు ప్రజలకు అభివాదం చేశారు. ప్రచార రథం మీద ఉన్న వినోద్‌రావుకు ప్రజలు అభినందన



పూర్వకంగా అభిమానంతో చేతులు ఊపి ఆనందం తెలిపారు. బీజేపీ కార్యకర్తల నినాదాలతో జిల్లా కేంద్రం మారుమోగింది. ఈ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, అభ్యర్థి తాండ్ర వినోదరావులు పాల్గొని మాట్లాడారు. ఖమనమంపార్లమెంట్ అభ్యర్థిగా వినోద్‌రావును గెలిపించడానికి ప్రతీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ గడ్డ బిడ్డగా తాను 30 ఏళ్ల పాటు వ్యాపార,



సాంకేతిక సేవా రంగాల్లో గడించిన అనుభవంతో సేవా చేయాలన్న స్పష్టమైన విజన్‌తో ఉన్నట్లు చెప్పారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఐఐఎంలలో విద్యాభ్యాసం చేసిన నిపుణులు, అనుభవజ్ఞులతో విజన్ డాక్యుమెంట్



రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వరరావు, జల్లారపు శ్రీనివాస్, చింతలచెరువు శ్రీనివాస్, మాడివి రవి, నరేంద్రబాబు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సలహాలు ఇచ్చిన సీడీపీవో



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 28 - ప్రభాతవార్త:*
స్థానిక రేగళ్ల సెక్టార్ పరిధిలో ఉన్న రేగళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ మీటింగ్ గురువారం జరిగింది. ఈ మీటింగ్ పాల్వంచ ప్రాజెక్టు సీడీపీవో హాజరై టీచర్లు సకాలంలో కేంద్రాలు తెరవాలని, కేంద్రానికి వచ్చే



పిల్లలకు, గర్బిణీ, బాలింతలకు వేసవిలో వడదెబ్బలు తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. సూపర్‌వైజర్ అశోక కుమారి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతా



*చంద్రుగొండ, మార్చి 28 - ప్రభాతవార్త:*
నియోజకవర్గంలోని పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండలంలోని వివిధ నరగామాల్లో గురువారం ఆయన పర్యటించారు. చంద్రుగొండలో నిరుపేద చర్మకార్మికుడు మిర్యాల నాగులును ఆత్మీయంగా పలకరించి ఆయనతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాల్యతండాలో కోదండ రామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. మంగయ్యబంజర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ రైతును పరామర్శించారు. రేపల్లెవాడ పంచాయతీలోని శ్రీరాంపురంలో నిర్మించిన చేతిపంపు డైరెక్టు పంపింగ్ సిస్టం బోరు బావులను ప్రారంభించారు. సమస్యలుంటే ప్రజలు నేరుగా చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సారేపల్లి శేఖర్, దారం గోవిందరెడ్డి, కేశబోయిన నర్సింహారావు, ఎండీ ఇమ్రాన్, ఫజల్‌భక్ష్ పాల్గొన్నారు.



# నేడు గుడ్ ఫ్రైడే



**ఖమ్మం కల్చరల్, 8 ప్రభాతవార్త:**

లోక రక్షకుడైన యేసుక్రీస్తు శిలువ వేయబడి కల్వరి వద్ద తన మరణాన్ని గుర్తు చేసుకునే రోజే గుడ్‌ఫ్రైడే క్రైస్తవులు చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వేయడం శుక్రవారమే జరిగింది. గుడ్‌ఫ్రైడే క్రీస్తు శకం 33గా అంచనా వేయబడింది. గుడ్‌ఫ్రైడే పవిత్రవారం సమయంలో పవిత్రమైన 3రోజుల భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచారిస్తారు. క్రీస్తు దేవాలయ రక్షకుల చేత గెత్సేమన్ తోటలో అతని అనుచరుడైన యూదా ఇస్కరియోతు మార్గదర్శకత్వం ద్వారా ఖైదు చేయబడ్డాడు. క్రీస్తుకు ద్రోహం చేసిన యూదా ధనాన్ని అందుకున్నాడు. అతను ఎవరిని ముద్దు పెట్టుకుంటాడో వారిని ఖైదు చేయాలని ద్వారపాలకులకు చెప్పాడు. క్రీస్తు అన్నా గృహానికి తీసుకువెళ్ళబడ్డాడు. అతను అప్పటి ప్రధాన పూజారి అయిన సియాఫాస్ మామ అక్కడ అతను ప్రశ్నించబడిన పెద్దగా ఫలితం రాలేదు. అందుకనే ప్రధాన పూజారి అయిన సియాఫాస్ వద్దకు సంకెళ్ళతో పంపించబడ్డాడు. అక్కడ న్యాయనిర్ణేతల మండలి సమావేశమైంది. క్రీస్తుకు వ్యతిరేకంగా చాలా మంది సాక్షులు అపరాధ పూరిత వాక్యాలు చేశారు. క్రీస్తు దేనికి సమాధానమివ్వలేదు. చివరికి ప్రధాన పూజారి నువ్వు పవిత్రమైన వ్యక్తివా?దేవుని కుమారుడివా అను విషయాన్ని తమకు చెప్పడాన్ని జీవించి ఉన్న దేవుని ద్వారా ప్రమాణం చేయి అని నేను అడుగుతున్నాను అని చెప్పి గంభిరమైన ప్రతిజ్ఞ చేసి స్పందించవలసిందిగా క్రీస్తుచే ప్రమాణం చేయించాడు. దానికి క్రీస్తు ఈ విధంగా చెప్పాడు. అది మీరు చెప్పారు. కొద్ది కాలంలో దేవుని కుడివైపున కూర్చున్న మానవుని కుమారుడు స్వర్గంమబ్బులపై రావడాన్ని చూస్తారు. ప్రధాన పూజారి క్రీస్తుపై దైవ నింద వేశాడు. సంహేద్రిన్ మరణశిక్షకు అంగీకరం తెలుపుతాడు. ఈ విచారణలు కొనసాగుతున్నప్పుడు భవన ప్రాంగణంలో నిరీక్షిస్తున్న పీటర్ కూడా ప్రక్కన ఉన్న వ్యక్తులతో 3సార్లు క్రీస్తుకు వ్యతిరేకంగా మాట్లాడారు. పీటర్ తనకు వ్యతిరేకంగా 3సార్లు మాట్లాడతాడని క్రీస్తుకు ముందే తెలుసు రెండు ప్రయాల్నా కోసం ఒకటి రాత్రి సమయంలో, మరోకటి పగటి సమయంలో జరిగాయి. జాతిని నాశనం చేయడం సీజర్‌కి పన్ను కట్టడానికి వ్యతిరేకించడం తానే రాజుగా ప్రకటించుకోవడం అనే నేరాల కింద మొత్తం సమూహం క్రీస్తును ఆ రోజు ఉదయం రోమన్ గవర్నర్ పొంటియస్ పిలేట్ వద్దకు తీసుకొచ్చారు. తన సొంతం చట్టం ద్వారా క్రీస్తు విషయంలో తీర్పు చెప్పాలని మరణశిక్షను అమలు చేయాలని పిలేట్ జ్యూవిస్ నాయకులను ఆదేవించాడు. పిలేట్ క్రీస్తును ప్రశ్నించాడు. మరణశిక్షకు ఎలాంటి ఆధారం లేని చెప్పాడు. క్రీస్తును కొరడాలతో కొట్టి విడుదల చేయాలని పిలేట్ భావించాడు. అతన్ని శిలువ వేయాలని కోరుతారు. ప్రధాన పూజారులు పిలేట్‌కు నూతన నేరం గురించి వివరించారు. అతను తాను దేవుని కుమారుడినని వాదించాడు. అందువల్ల క్రీస్తుకి మరణదండన విధించాలని చెప్పారు. ఈ పరిణామం పిలేట్‌ను భయంతో నింపింది. అతను క్రీస్తును రాజభవనంలోకి తీసుకోని వచ్చి అతని ఎక్కడి నుండో వచ్చింది చెప్పాలని చెప్పారు. చివరసారిగా ప్రజ సమూహాం ముందుకు రావడానికి ముందు పిలేట్ క్రీస్తు అమాయకుడని ప్రకటించాడు. ఈనిందతో తనకు ఏలాంటి సంబంధం లేదని చెప్పటానికి ప్రజా సమూహాం చేసే ధర్నాను ఆలస్యం చేయడానికి పిలేట్ క్రీస్తుకు శిలువ వేయాడానికి అప్పగించాడు. క్రీస్తు తన శిలువను శిక్ష అమలు చేసే స్థలానికి మోసుకొని వస్తాడు. ఈ ప్రదేశాన్ని (కల్వరి) అని పిలుస్తారు. అక్కడ క్రీస్తుతో పాటు మరో ఇద్దరికి శిలువ వేయబడ్డారు. ఆ శిలువ పై 6గంటల పాటు క్రీస్తు విపరీతమైన బాధను అనుభవించాడు. శిలువపై అతని చివరి 3గంటల్లో అనగా మధ్యాహ్నం 12గంటల నుండి 3గంటల వరకు చీకటి అయిపోయింది. ఒక పెద్ద ఆర్తనాదంతో క్రీస్తు తన శ్వాసను విడిచిపెట్టాడు. అప్పుడు భుకంపం సంభవించింది. గోపురాలు బద్దలయ్యాయి. దేవాలయంలో ఉన్న తెరలు చినిగిపోయాయి. ఆ శిలువ వేసిన ప్రదేశంలో కాపల ఉన్న సైనాదిపతి ఇతను దేవుడు కుమారుడని ప్రకటించాడు. క్రీస్తు మరణం పొందిన గుడ్‌ఫ్రైడ్ రోజున క్రైస్తవ సోదరులు చర్చీలలో ప్రత్యేక పార్థనలు చేస్తారు. క్రీస్తు జననం క్రిస్టమస్ పండుగ క్రీస్తు పేరిట ప్రాయచిత్తం,ఉపవాసాలను పాటిస్తారు. ఈ సమయాన్నే ఈస్ట్ వెడ్‌నెస్ నుండి ప్రారంభమవుతుంది.ఇది గుడ్‌ఫ్రైడ్ రోజుకు అంతమౌతుంది దీనినే లెంట్‌డేస్ అంటారు. యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు గుర్తుగా ప్రతి సంవత్సరం క్రైస్తవ ధర్మాన్ని పాటించేవారు కోయ్యతో చేసిన శిలువను చర్చీలలో ఉంచి ప్రార్ధిస్తారు. క్రిస్టియన్ సోదరులు ఆ శిలువను ముద్దాడుతారు. ఆ తర్వాత మధ్యాహ్నం నుండి 3గంటల వరకు క్రీస్తు సిద్ధాంతాలను చదివి భక్తులకు వినిపించి వారితో చదవిస్తారు. శిలువ వేయబడిన క్రీస్తును స్మరించుకుంటారు. గుడ్‌ఫ్రైడ్ రోజు చర్చీలో గంటలు మూగబోతాయి.నగరంలోని చర్చీలు గుడ్‌ఫ్రైడే ( ప్రా ర్ధ న ల కు ) సన్నద్ధమయ్యాయి.

# మూన్నాళ్ల ముచ్చటేనా...!!

**- రాత్రి సమయంలో లైట్లు వెలగడం లేదు..?**
**- అనుమతుల కోసం అడిగితే సమాధానం ఇచ్చిన అధికారి**
**- సింగరేణి నిధులు బూడిదపాలేనా.?**
**- నాసిరకం పనులు ఎందుకు చేశారు..?**
**- లైట్ల కోసమే రూ.12 లక్షల వరకు ఖర్చు పెట్టిన యాజమాన్యం**
**- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:**

"హంగూ ఆర్భాటాలు... హడావుడి చేసి.. కోట్ల రూపాయల నిధులు వెచ్చించి.. కార్మికులు, వారి పిల్లలు, పరిసర ప్రాంత యువత ఆటలు ఆడుకునేందుకు వీలుంగా ఉండేందుకు పాల లచ్చమ్మ గ్రౌండ్‌ను సుందరంగా తీర్చిదిద్ది ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా మైదానంగా నామకరణం చేశారు..." అయితే సింగరేణి యాజమాన్యం క్రీడాకారులకు కల్పించిన వసతులు మూన్నాళ్ల ముచ్చటేనా అంటూ పలువురు క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే వేసవి కాలంలో ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుంటారు. మద్యాహ్నం సమయంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి రాత్రి వరకు టోర్నమెంట్ నిర్వహించేందుకు క్రీడాకారులు సిద్ధమయ్యారు... అయితే రాత్రి సమయంలో గ్రౌండ్‌లో టోర్నమెంట్ నిర్వహించేందుకు పర్మిషన్ ఇవ్వాలని సదరు అధికారులను కోరగా... వారు ఇచ్చిన సమాధానానికి అందరూ అవాక్కయ్యారు.. ఎందుకంటే గ్రౌండ్‌లో రాత్రి వేళలో లైటింగ్ ఎక్కువగా ఉండదు... మీరు ఆటలు ఆడటం కష్టం అని ఒక్క మాటతో కొట్టిపడేశారు... ఈ సమాధానం విన్న క్రీడాకారులు అందరూ షాక్ అయ్యారు.. రెండు మూడు నెలల క్రితమే లక్షల రూపాయలు వెచ్చించి హైక్వాలిటీ ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేస్తే అవి పనిచేయకపోవడం ఏంటని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూనే అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే పర్మిషన్ ఇవ్వలేమని చెప్పకుండా లైట్లు సరిగా పనిచేయడం లేదని చెప్తున్నారా..? లేదా సింగరేణి కార్మిక పిల్లలు కారనా..? లేకపోతే మాకు ఇవ్వడం ఇష్టంలేక ఇలా చెప్తున్నారా..? నిజంగానే నాసిరకం లైట్లు ఏర్పాటు చేసి ఎక్కువ బిల్లులు గుంజేశారా అంటూ పలు విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- రాత్రి సమయంలో లైట్లు వెలగడం లేదు..?**

సార్ మేమంతా స్థానికులం... మాకు అతి సమీపంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో పగటి పూట ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో మేం ఆటలు ఆడలేక పోతున్నాం... రాత్రి సమయంలో ఆడుకునేందుకు మీకు అనుమతులు ఇవ్వండి అని పర్మిషన్ కోసం ఫోన్ చేస్తే సదరు అధికారి స్పందించకపోగా రాత్రి సమయంలో ఫ్లడ్ లైట్ల వెలుతూరు సరిగా ఉండటం లేదని సమాధానం ఇచ్చారు. అయితే అధికారులు రాత్రిసమయంలో ఆడిటే పనిచేసే లైట్లు మనం ఆడితేనే పనిచేయవా అంటూ స్థానిక క్రీడాకారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో ఏళ్ల క్రితం నాటి లైట్లు వెలగడం లేదంటే ఏమైనా అనుకోవచ్చు కాని రెండు మూడు నెలల క్రితం ఏర్పాటు చేసిన లైట్లు ఎందుకు వెలగడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికారులు కావాలనే చెప్తున్నారా లేక నాసిరకం లైట్లను ఏర్పాటు చేసి అందులో అధికారులు కమీషన్ నొక్కేశారా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- సింగరేణి నిధులు బూడిదపాలేనా.?**

సింగరేణి సంస్థలో ఏ పనులు చేపట్టినా ఎంతో నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు చేయిస్తారు. ఎందుకంటే యాజమాన్యం చేయించే పనులు పదికాలాల పాటు మన్నికగా ఉండాలని. అయితే ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లైట్ల విషయంలో అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించలేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. రెండు నెలల క్రితమే వాటిని ఏర్పాటు చేశారు. వాటి కోసం సుమారు 12 లక్షల వరకు ఖర్చు పెట్టారు. అయితే యాజమాన్యం సీఎస్ఆర్ కింద రూ.180 కోట్లు ఖర్చు పెట్టింది. కేవలం వేసవిలోనే రాత్రి పూట ఆడుకోవడానికి వీలుంటుందని, వర్షాకాలంలో, చలికాలంలో రాత్రి సమయంలో ఎవరు ఆడుకోరు కదా... అయితే రాత్రి పూట పవర్ బిల్ ఎక్కువవుతుందనే కారణంతోనో ఏమో కానీ అధికారులు నిరాకరించడం క్రీడాకారులను మరింత నిరాశకు గురి చేసింది.

కార్మికుల పిల్లలు, చుట్టుపక్కల వారు ఆడేందుకు ఎందుకు ఆంక్షలు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. లైటింగ్ సరిగా లేదని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు ఆడితే పనిచేస్తాయి... మనం ఆడితే ఎందుకు పనిచేయవు... నాసిరకం పనులు ఎలా చేశారు.. అంటూ అధికారులను నిలదీస్తున్నారు.

# ఖమ్మంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మహాసభలు

**హాజరుకానున్న సిఎం,పలువురు రాష్ట్ర మంత్రులు**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ**




**ఖమ్మంకార్పొరేషన్, మార్చి28, ప్రభాతవార్త:**

టియుడబ్ల్యూజె(ఐజెయు మూడవ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మే నెల చివరివారంలో ఖమ్మంలో జరగనున్నట్లు టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ తెలిపారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు రాష్ట్రానికి చెందిన ప్రముఖులు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు,వివిధ వర్గాల ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక సమావేశం గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగింది.జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి మహాసభల నిర్వహణకు సంబంధించి ఖమ్మంజిల్లాకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర మహాసభలు నిర్వహించడం ఖమ్మంలో ఇది మూడోసారి అని గతంలో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నప్పుడు రెండుసార్లు మహాసభలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ మహాసభల నిర్వహణను పురస్కరించుకొని ఏప్రిల్ మొదటి వారంలో సన్నాహక సమావేశం జరిగిందన్నారు.ఈ మహాసభల నిర్వహణను పురస్కరించుకొని ఏప్రిల్ మొదటి వారంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నామని దీనికి రాష్ట్ర కమిటి బాధ్యులు హాజరవుతారని తెలిపారు.మహాసభలలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన కోసం చర్చించడం జరుగుతుందని రాంనారాయణ తెలిపారు.ఖమ్మంజిల్లా ఎన్నో ప్రజా ఉద్యమాలతో పాటు చారిత్రక మహాసభలకు అతిథ్యమిచ్చిందని ఆయన తెలిపారు.రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, జర్నలిస్టులు పూర్తి సహాయసహకారాలను అందించి జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కమిటి బాధ్యులు ఎన్.వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె(ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు,నాయకులు నలజాల వెంకట్రావు, శివానంద, ఎం.పాపారావు,చెరుకుపల్లి శ్రీనివాస్, కూరాకుల గోపి, వై.మాధవరావు, ఎస్‌కె.మెహినుద్దీన్, తాళ్లూరి మురళి, నామపురుషోత్తం, జనార్ధనాచారి,మేడిరమేష్, భవానిసింగ్,ఆలస్యం అప్పారావు, ఏలూరి వేణుగోపాల్,కళ్యాణ్,రవికుమార్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల లీలలు..!




చెరువులో దొంగలు పడ్డారు...

**రెవెన్యూ సహకారంతోనే ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి !**
**చెరువుల కబ్జా..! మాయాజాలం...!**
**ఆక్రమణకు అడ్డదారులు.. అడ్డుకున్న గ్రామస్థులు..!**
**50 ఎకరాలకు పాస్‌పుస్తకాలు...**

**కల్లూరు, ప్రభాతవార్త**

తల్లిలాంటి చెరువుకు కడుపు కోత. ఒకడు అమ్ముతాడు, ఒకడు కబ్జా చేస్తాడు. కొందరి అండదండలతో ఒకడు తనకు నచ్చినట్లు తవ్వు తాడు. అక్రమార్కుల బంధీలో ఉన్న చెరువులు ఇలా అనేక మోసాలకు పాల్పడుతున్నా ఎవరికి చెప్పుకోలేని చెరువుల ధీనగాధ. గతంలో చెరువులు, కుంటలు, స్థలాలు కబ్జామాటున దాగి ఉన్నాయని ఆలో చన చేసి చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు. 2014 తరు వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు నుంచి మిషన్ కాకతీయ ద్వారా ఒక్క నీటి చుక్క వృధాకాకుండా చెరువులు నిండుకుండలా తలపించేలా వ్యవసాయం ఒక పండుగ చేయాలనే సంకల్పంతో కోట్లాది రూపాయలు వెచ్చించి పనులు చేపట్టి చర్యలు చేపట్టారు. దీంతో పాటు చెరువులను కాపాడుకునే ప్రయత్నం కూడా చేశారు. చెరువులు జలకళగా మారడంత సుమారు ఎకరం 20 లక్షల రూపా యల నుండి రూ. 30 లక్షల వరకు ధర పలకడంతో అలాంటి సమ యంలో ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు చెరువు లను, కుంటలను కబ్జా చేయడం ప్రారంభించారు. అప్పటి నుంచి వారి బంధీఖానాలోనే ఉన్నాయి. చెరువులను పట్టించుకునే నాధుడు లేకపోవడంతో నిండుకుండలా ఉండే చెరువులు, కుంటలు జలకళ తప్పిన పరిస్థితుల వలన చెరువులు, కుంటలు కుసించిపోతున్నాయి. కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు చెరువులు, కుంటలు పలుకుబడి ఉన్న వారి అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కల్లూరు మండల పరిధిలో ఏదో ఒక చోట ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతూనే ఉన్నాయి. వెలుగులోకి వచ్చిన వార్తలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నా మంటూ చేతులు దులుపుకోవడం తోనే సరిపెట్టుకోపోవడం జరుగుతుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలో పాయ్‌పూర్ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు సుమారు 80 ఎకరాలు పైబడి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువు అని గ్రామ ప్రజలు తెలిపారు. ఆ చెరువులో సగ భాగం పైనే ఉన్న సర్వే నెంబర్ 242 లో 50.07 ఎకరాలకు కొంత మంది అక్రమా ర్కులు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి పాస్‌బుక్‌లు చేయించుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మండలంలో ఎక్కడ చూసి నా ఇదే చర్చ కొనసాగుతోంది. అధికారులు పాస్‌బుక్‌లు చేసే సమ యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే అక్రమాలకు తెరలేపి నట్లు తెలుస్తుంది. భూమి ఉండి పాస్‌బుక్‌లు కావడం లేదని చాలా మంది సంవత్సరాలు తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునేవారు లేరనే ఆరోపణలు చేయడం విన్నాం. అయితే ఇందుకు విరుద్ధంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి చేయవల్సిన చేయకుండా చేయరానివి కూడా ఏకంగా చెరువుకే పాస్‌బుక్‌లు ఇచ్చిన ఘనుల పనితీరు చూసి ముక్కున వేలు వేసుకోవాల్సిందే.

పెద్ద ఎత్తున చెరువు ఆక్రమణకు గురై క్రుసించిపోతున్న రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు కలిసి చెరువుల సరిహద్దులు పరిశీలిస్తే చెరువులు ఎంత ఆక్రమణ గురైంది. ఎవరెవరు సాగు చేస్తున్నారు. ఆక్రమణ చేసుకోవడంతో పాటు రెవెన్యూ రికార్డులలో భూములు ఎవరు ఎక్కించుకున్నారు అనేది స్పష్టంగా తెలుస్తుంది. గ్రామాల్లో కొందరు పలుకుబడిని అడ్డుపెట్టుకుని భూములు ఆక్రమించుకుంటున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. పాయ్‌పూర్ పెద్ద చెరువులో కొంత మంది వ్యక్తులు సుబాబుల్ మొక్కల వేసి కబ్జాకు తెర లేపడంతో గ్రామ చెరువుకు సంబంధించిన సభ్యులు అడ్డుకోవడంతో వివాదం చెలరేగడంతో అధికారులు రంగ ప్రవేశం చేసి నిలిపివేసిన ఘటన కూడా చోటు చేసుకుంది. గ్రామాల్లో ఏం జరుగుతుందో కూడా తెలుసుకోలేని పరిస్థితిలో రెవెన్యూ ఉద్యోగులు పనిచేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా ఎవరికి వారే భూకబ్జాలకు పాల్పడుతున్నారు. చెరువులు అన్యాక్రాంతమైపోతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అడ్డుకట్ట వేయవల్సిన అధికారులు అక్రమార్కులు ఇచ్చే తాయిలాలక్కు కక్కుర్తి పడి చెరువులు వారికి కట్టబెట్టడం ఎంత వరకు సమంజనం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**పతా లేని ఇరిగేషన్ అధికారులు....**

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు...**

చెరువులు కబ్జాకు గురై ఏకంగా పాస్ బుక్స్ తయారుచేసి అధికా రులు అక్రమార్కులకు కట్టబెడుతున్న ఇరిగేషన్ అధికారుల జాడే లేకుండా పోతుంది. రెవెన్యూ అధికారులే పట్టా పాస్‌పుస్తకాలిచ్చి చెరువులు కట్టబెడుతున్న రెవెన్యూ యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుంది. అక్రమార్కులు ప్రభుత్వ స్థలాల మీద కన్ను పెడితే కతం అన్నట్లుగా కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే కబ్జాకు గురవుతున్న చెరువులు, కుం టలు స్థలాలపై చెరువులకు పాస్‌బుక్‌లు ఇచ్చిన అధికారులపై చర్యలు చేపట్టి చెరువులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**తహశీల్దార్ వివరణ...**

చెరువుకు పాస్‌పుస్తకాలు కబ్జాలపై తహశీల్దార్ ఏమన్నారంటే.... చెరువులో సుబాబుల్ మొక్కలు వేస్తున్నప్పుడు గ్రామ ప్రజలు నా దృష్టికి తీసుకురావడంతో వెంటనే చెరువును పరిశీలించి ఆ మొక్కలు వేయకుండా అడ్డుకున్నామని చెరువు పాస్‌పుస్తకం సంగతి నాకు తెలియదని, వెంటనే పరిశీలిస్తానని తెలిపారు. చెరువులు, కుంటలు ఆక్రమణలు, కబ్జా చేయడం తీవ్రమైన నేరమని అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# భక్తులకు అసౌకర్యాలు కలుగవద్దు

**-అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**-భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, మహాపట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టాల్సిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కళ్యాణం జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్‌లుగా విభజించడం జరిగింనది, ప్రతి సెక్టార్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అదికారులు, భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్‌కు వెళ్లకుండా పటిష్ట భారికేడ్లు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులకు ఆన్‌లైన్‌ల ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని, అదేవిధంగా ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టార్‌లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని, అలాగే ఇప్పటి వరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్‌లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మంచినీటి సరఫరా విషంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని, మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్ మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ముఖ్యంగా అన్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రిస్క్యూ టీంలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్ళకుండా పటిష్ట భారీ ఏర్పాట్లతో నాటు పడవలను, గజ ఈతగాళ్ళను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామి వారి కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని, అందుకు పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్‌లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పనిచేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసీయూ వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిఏకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈ సారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవోకు ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డీపీఆర్‌వోకు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కళ్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28 :*

మణుగూరు ఫస్ట్‌క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షపదవికి పోటీచేసిన ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో టాస్ వేసి చెరో ఆరు నెలలు అధ్యక్షులుగా ఉండేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ పోటీలో చిర్రా రవికుమార్‌కు 16ఓట్లు, మేదరమెట్ల శ్రీనివాసరావుకు 16ఓట్లు రావడంతో టాస్‌లో గెలుపొందిన చిర్రా రవికుమార్ మొదటి ఆరు నెలలు అధ్యక్షునిగా, మరో ఆరు నెలల మెదరమెట్ల శ్రీనివాసరావు



అధ్యక్ష హోదాలో కొనసాగనున్నారు. జనరల్ సెక్రెటరీగా దాసరి కవిత గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, ఎన్నికల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు చర్యలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28 :*



మణుగూరు మునిసిపాలిటీలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు కమిషనర్ ఉమామహేశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మునిసిపాలిటీలోని చినరావిగూడెం గోదావరి ఇన్‌టేక్ వెల్ వద్ద జలాలు అడుగంటి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో పొక్లైనర్ ద్వారా గోదావరిలో ట్రెంచ్ కొట్టి ఇన్‌టేక్ వెల్ వరకు నీటిని తీసుకువచ్చారు. అక్కడి నుంచి మంచినీటి సరఫరాను చేపట్టినట్లు మునిసిపల్ అధికారులు తెలిపారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం చినరావిగూడెం గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం రాజీవ్‌గాంధీనగర్‌లోని ఎంజేపీటీబీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేసి వేసవి జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, వెంకటలక్ష్మి, హిమబిందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిలో క్లోరిన్ పరీక్షలు నిర్వహించాలి

### ఎంపిడిఓ రామకృష్ణ

*పినపాక, మార్చి 26, ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో స్థానిక ప్రజలకు మంచినీటి సరఫరాల్లో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకు లనుంచి అందించే నీటికి క్లోరిన్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ అన్నారు. ఈసందర్భంగా ఆయన గురువారం ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ విజయకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం క్లోరిన్ పరీక్షలు నిర్వహించే కిట్లను ప్రతి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ సిబ్బంది ప్రవీణ్, వెంకట్ పరీక్ష చేసే విధానాన్ని కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, సూపరిటెండెంట్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి పనులు పర్యవేక్షణలో అలసత్వం వద్దు

### ఎంపిడిఓ రామకృష్ణ

*పినపాక, మార్చి 26, ప్రభాతవార్త*



ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎంపిడిఓ రామకృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది అయినా టిఏ, మెట్, ఏపిఓ గ్రామ పంచాయతీ కార్యదర్శులతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కూలీలకు పని దినాలు కేటాయించడంతో పాటు వారికి వేతనాలను సకాలంలో అందించే చర్యలు చేపట్టాలని అదేవిధంగా పనుల్లో నాణ్యత లోపం జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ముందుగా నిర్దేశించిన పని దినాల లక్ష్యాలను కూలీలతో సకాలంలో కొలతల ప్రకారం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. కూలీలకు వారు పని చేసిన దినాల హాజరు ప్రకారం నగదు చెల్లించేలా చర్యలు తీసుకున్నట్లయితే వీలు సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని సూచించారు. అదేవిధంగా పనులు నిర్వహించే చోట కూలీలకు కనీస అవసరాలైన తాగునీరు, నీడకోసం టెంటులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఎపిఓ వీరస్వామి, టిఏలు శతసాయి, సిబ్బంది గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

*పినపాక, మార్చి 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో గల జీవిఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన వుగ్గెవిజయ, రాంబాబుల కుమారుడు రాకేష్ వర్మ -అఖిల నూతన దంపతుల వివాహ వేడుకల్లో నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి శుభాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గోడిశాల రామనాధం, పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, బుల్ రెడ్డి, పోట్లపల్లి మాజీ సర్పంచ్ తోలెం కల్యాణి, కస్తూరి లింగయ్య, తోలెం అర్జున్, శ్రీను, కొండేరు కృష్ణమూర్తి, కృష్ణ, గుట్టయ్య, సాంబయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల నూతన కమిటీ ఎన్నిక

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పరిధిలోని గ్రామీణ వైద్యులు హాజరయ్యారు. గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. మండల కమిటీ సమయం ముగిసినందున నూతన కమిటీని సభ్యులు ఆమోదం ఏర్పాటు చేశారు. అనంతరం సంఘ జిల్లా నాయకులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, కొప్పుల రాంబాబు, పోచం అంనం రాముల ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక అయ్యింది. ముందుగా జిల్లా నాయకుడు పందిళ్లపల్లి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లును మండల కమిటీ సభ్యులందరూ శాలువా కప్పి సత్కరించారు. మండల గౌరవ అధ్యక్షుడు బీ.యోహన్, వాడపల్లి విజయసారథి, గౌరవ సలహాదారులు, జిల్లా నాయకులు కొప్పులు రాంబాబులుగా నూతన మండల అధ్యక్షుడుగా తాళ్ళూరి రంగారావు, ఉపాధ్యక్షుడుగా దాగం శ్రీనివాసరావు, పూసం సాంబశివరావు,



పీ.మురళి ప్రధాన కార్యదర్శి వై.శ్రీను, జాయింట్ కార్యదర్శి ఎస్.మహేష్, ఎం.రమేష్, కోశాధికారి కిరణ్‌కుమార్, కార్యదర్శిగా సీ.హెచ్.కృష్ణ, జీ.సతీష్, కార్యవర్గ సభ్యులు వి.కృష్ణార్జునరావు, ఎం.వెంకటేశ్వర్లు, విష్ణు, సందీప్, ఎం.రాజులను సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తాళ్ళూరి రంగారావు, కార్యదర్శి వై.శ్రీనులను నూతన కమిటీ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు హాజరయ్యారు.

## లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28 :*

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 320 ఈ జిల్లా గవర్నర్ సీహెచ్‌వీ.ప్రసాద్ పర్యటనలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు గురువారం తెలిపారు. మణుగూరు, అశ్వాపురం మండలాల్లో లయన్స్‌క్లబ్ ఆవిర్భవించి 29సంవత్సరాలు పూర్తైన సందర్భంగా 29సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు, మునిసిపాలిటీ, పంచాయతీ వర్కర్లకు చీరెలు



పంపిణీ చేశారు. క్యాన్సర్ బాధితురాలుకు రూ.10వేల ఆర్థిక సహాయం, వృద్ధాశ్రమంలో 2క్వింటాళ్ల బియ్యం వితరణ, రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గోశాలలో పశుగ్రాసం, రేగులగండి గ్రామంలో 20చైర్లు, విద్యాసామాగ్రి, పలు ప్రదేశాల్లో 34 సిమెంటు బల్లలు అందజేశారు. బాలవెలుగు పాఠశాలలో రూ.10వేల విలువగల నిత్యావసర వస్తువులు, వైద్యకేంద్రంలో రూ.5వేలు విలువగల స్పోర్ట్స్ కిట్, స్కూల్ బ్యాగ్స్, స్కూల్ డ్రెస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రెటరీ మీరా హుస్సేన్, చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, ఆర్‌సీ జి.రాజయ్య, అడబాల నాగేశ్వరరావు, కృష్ణమోహన్, సత్యప్రకాష్, చంద్రమోహన్, తార ప్రసాద్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, రాంబాబు, లక్ష్మణ్‌రావు, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ శశిధర్, డాక్టర్ బాలకృష్ణ, ఆదిత్యన్, కె.శ్రీనివాసరావు, ముత్తినేని సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీదేవి జాతర

## కన్నుల పండగగా అమ్మవారి ఊరేగింపు

*గుండాల, మార్చి 28 ప్రభాతవార్త :*

మండలంలోని ముత్తాపురం గ్రామ పంచాయితీ తూరుబాక గ్రామంలో శ్రీ లక్ష్మీదేవి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జోగ వంశీయుల ఇలవేల్పు ఆదిశక్తి లోకమాత అయిన లక్ష్మీదేవి అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా తళపతులు, వడ్డెలు, పూజార్లు అమ్మవారి ఊరేగింపు కన్నుల పండగగా నిర్వహించారు. బుధవారం అమ్మవారిని ప్రతిష్టాపనచేసిన అనంతరం కుంకుమ పూజలు నిర్వహించి మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అమ్మవారి ఊరేగింపు, లక్ష్మీదేవికి గంగాస్నానం కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. దేవతల నాట్యప్రదర్శన డప్పు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ జాతర





మూడు రోజులపాటు నిర్వహిస్తారు. శుక్రవారం భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడంతో జాతర ముగుస్తుంది. ఆలయ కమిటీకి వాలంటీర్లకు యూనిఫాంను మండలంలోని వేపలగడ్డ గ్రామానికి చెందిన పాయం సుధాకర్ అందజేసారు. దీంతో ఆలయ కమిటి సభ్యులు జోగ భద్రయ్య, జోగ పోతయ్య, జోగ కృష్ణలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో పూజార్లు జోగ దమ్మయ్య, పెద్దజోగయ్య, రాంబాబు, బుచ్చయ్య, చిన్న నర్సయ్య, సారయ్య, పోతయ్య, సమ్మయ్య, భద్రయ్య, పగడయ్య, కృష్ణ, గ్రామ పెద్దలు యదళ్ళపల్లి కృష్ణ, కల్తి కాంతారావు, పూనెం లక్ష్మయ్య, గొగ్గెల లక్ష్మినారాయణ, రామస్వామి, పూనెం లింగయ్య, శివ పూజార్లు జోగ లక్ష్మయ్య, ఈసం లింగయ్య, వడ్డెలు యాప సందయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన దూలుగొండ తల్లి జాతర

*గుండాల, మార్చి 28 ప్రభాతవార్త :*

ఈసం వంశీయుల ఇలవేల్పు దూలుగొండతల్లి జాతర మండలంలోని రోళ్ళగడ్డ గ్రామంలో కన్ను పంగగా ప్రారంబమైంది, ఈసం వంశీయులు ప్రతి సంవత్సరం హోలీ పున్నమిలో బుధ, గురు, శుక్రవారం రోజులలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతరను నిర్వహిస్తారు. బుధవారం గుడి మెలుగుట, మంద మెలుగుట కార్యక్రమాలు గిరిజన సాంప్రదాయాలతో నిర్వహించారు. గురువారం దూలుగొండతల్లిని గద్దెలమీద ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి భక్తులు మండలం నుండే కాకుండా





ఇతర జిల్లాలైన హహబూబాబాద్, ములుగు, ఖమ్మం నుండి పోటెత్తారు, భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటు అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. జాతరను పుస్కరించుకొని వాలీబాల్, క్యారమ్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం భక్తులు తమ మొక్కులు చెల్లించుకొన్న అనంతరం దూలుగొండతల్లి అమ్మవారి వనప్రవేశంలో జాతర ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో వడ్డెలు ఎట్టి వంశీయులు, తలపతులు ఈసం వంశీములు, ఈసం కృష్ణ, సమ్మయ్య, రాంమూర్తి, పాపారావు, కృష్ణ, వెంకటనారాయణ, మల్లయ్య, భిక్షం, సాంబయ్య, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల్లో ట్రెంచ్‌లు కొట్టడం సరైందికాదు

## సామాజిక వర్గ విభేదాలపై ఉన్నతాధికార్లు స్పందించాలి

*గుండాల, మార్చి 28 ప్రభాతవార్త :*

యెన్నో యేళ్ళుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసీలమైన మా భూముల్లో ఫారెస్ట్ అధికార్లు సిబ్బంది ట్రెంచ్‌లు కొట్టడం సరైంది కాదని ఆదివాసీ రైతులు గురువారం ఆవేదన వ్యక్తం చేసారు. గత బిఆర్‌యస్ ప్రభుత్వం హాయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కొంతమంది రైతులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు అందజేసారు. మరికొంత మంది భూములకు పట్టాలు రాలేదు అధికార్లు అవి పరిశీలనలో ఉన్నాయని అంటూ దాటవేస్తున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే పోడుభూములకు పట్టాలు అందజేస్తామని చెప్పి ఆచరణలోకి తీసుక రావడంలేదని అన్నారు. లంబాడా సామాజిక వర్గానికి చెందిన ఫారెస్ట్ అదికార్లు, సిబ్బంది సామాజిక వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని ఆదే సామాజిక వర్గానికి చెందిన రైతుల భూముల్లో నర్సరీ పెట్టాల్సి ఉండగా అవి వదిలేసి ఆదివాసీలైన మా



భూముల్లో కావాలనే నర్సరీ పేరుతో ట్రెంచ్‌లు కొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంబాడా సామాజిక వర్గానికి చెందిన బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, ఎఫ్‌డిఎఫ్ఓ ఈ ముగ్గిరి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలు లేకపోయినా వారికి పట్టాలు ఇవ్వడం అమాయక ఆదివాసీలైన మా భూములను లాక్కోవడానికి ఇలాంటి పనులకు పూనుకుంటున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పివో, రాష్ట్ర మంత్రులు, కాంగ్రేస్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని రైతులు తెలిపారు. కాచనపల్లి గ్రామస్తులు పూనెం సౌజన్య, రవి, గొగ్గెల రామయ్య, పూనెం రామయ్య, పోలెబోయిన బాబురావు, కోరం శ్రీను, పూనెం భుజంగరావు తదితరులు ఉన్నారు.

## నేడు గుడ్‌ఫ్రైడే

*కొణిజర్ల,మార్చి28,ప్రభాతవార్త:*

క్రీస్తు చూపిన మార్గమున అనుసరణ ద్వారానే ప్రపంచ మానవాళికి రక్షణ కలుగుతుందని నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా డాక్టర్ గొల్లమందల నోవా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తును చనిపోయిన రోజుని పురస్కరించుకొని గుడ్‌ఫ్రైడే పేరుతో ప్రతి సంవత్సరం కూడా నేడు విశేషంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం తెలిసిన విషయమే. యేసుక్రీస్తు సిలువలో చనిపోయిన మహా బలియాగాన్ని నేటి క్రైస్తవులు యావత్ ప్రపంచానికి చాటి చెప్పుట కొరకు కొందరు క్రైస్తవులు 40 రోజులు ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడేని జరుపుకోగా కొందరు క్రీస్తు సిలువ మార్గమనే కార్యక్రమం ద్వారా వాడ వాడలా సిలువను మోస్తూ భక్తిని చాటి చెప్పగా మరికొందరు అత్యంత భక్తిశ్రద్ధలతో చర్చీల్లో ప్రార్ధనలతో క్రీస్తు చనిపోయిన రోజును ఆయన ప్రపంచ మానవాళిని వారి వారిపాపాలను విముక్తి చేయుట కొరకు యేసుక్రీస్తు శిలువలో పడిన శ్రమను గుర్తుంచుకుంటూ దు:ఖసాగరంలో గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకుం టు న్నారు. వైరా చర్చీ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ గొల్లమందల నోవా మాట్లాడుతూ మానవాళిని రక్షించుట కొరకు యేసుక్రీస్తు భూమి మీదకు వచ్చి ప్రజల మధ్య అత్యంత పవిత్రంగా జీవించి మనుషులందరూరక్షణ పొందవలెననిపేర్కొన్నారు




## బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదింపటమే మా లక్ష్యం : ఎన్డీ



*ఇల్లందు,అర్భన్,మార్చి, ప్రభాతవార్త28:*

మతోన్మాదా బిజెపిని గద్దెదింపటమే మా లక్ష్యమని మహబుబాద్ పార్లమెంట్ రెండు వర్గాల ఎన్డీ ఉమ్మడి అభ్యర్ధి మోకాళ్ల మురళీ కృష్ణ అన్నారు.గురువారం వారి కార్యాలయంలో జరిగిన ఎన్నిక సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,రైతు వ్యతిరేక పాలన సాగిస్తు దేశాన్ని కాయవనంగమార్చటానికి కార్పోరెట్ శక్తులతో జతకట్టి దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజేపి పాలన దేశానికి ప్రమాదకరమన్నారు.బిజేపి ఓటు వేస్తేమనలన్ని మనం అమ్ముకునట్టే అన్నారు.దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి కార్పోరేట్ దిగ్గజాలకు దేశాన్ని తాకట్టు పెండుతన్నరన్నారు.భక్తి,మతం పేరిట దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రధాని మోదీ,బిజేపిని దేశం నుండి తరిమివేయాలన్నారు.ఈ సమావేశంలో ఎన్డీ నాయకులతుపాకుల నాగేశ్వరరావు,గౌని ఐలయ్య,సీతారామరాజు,అవూనురి మధు,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బార్ ఆసోషియోషన్ అద్యక్షుడిగా రవి

*ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త28:*



ఇల్లందు కోర్టు బార్ ఆసోసియోషన్ ఎన్నికలు గురువారం హోరాహోరిగా సాగగ ఈ ఎన్నికల్లో భూక్య రవి తస సమీప అభ్యర్ధి నర్సయ్య పై6 ఓట్లతో ఘన విజయం సాధించాడు.ఎన్నడు లేనివిధగ ఈ సారి మొత్తం ముగ్గరు పోటీలో పాల్గొనగ రవి 25 ఓట్లు నర్సయ్యకు 19,యకయ్యకు 3 వచ్చినట్లు నిర్వహకులు తెలిపారు.ఇదిఇలా ఉండగ మిగిలిన కార్యవర్ధం ఏకగ్రీవం అయింది.వీరిలో ప్రధానకార్యదర్శిగా ఉమామహేశ్వర్‌రావు,సంయుక్త కార్యదర్శిగా కీర్తి కార్తిక్,కోశాధికారిగా నవీన్ కుమార్‌ల ఎన్నికైయ్యారు.అనంతరం నూతన బార్ అసోసియోషన్ అధ్యక్షడు మాట్లాడుతూ,తనకు ఓట్లు వేసిగెలిపించిన సీనియర్,జూనియర్ నాయ్యవాదులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారికి పలువురు ఆశీస్సులు



*తల్లాడ, మార్చి, ప్రబాతవార్త28:*

పట్టణంలోని మౌనిక సిల్క్స్ యజమానురాలు గుర్రం కృష్ణకుమారి మనమరాలు ఓన్వికస్వాతిశ్రీ బారసాల వేడకకు గురువారం సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. పలువురు హాజరై చిన్నారిని ఆశ్వీరదించారు. ఆశ్వీరదించినవారిలో యూనియన్‌బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ గజేంద్ర,క్యాషియర్ సురేష్, ఆలయ మాజీ డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు, రాంబాబు, కోడూరి రాము, ఎండి బహదూర్, గుర్రం మనోజ్‌కుమార్ హాజరయ్యారు.

# పేదోడికి పెద్ద కష్టం,సహాయం కోసం ఎదురుచూపు

### కొడుకు గుండె ఆపరేషన్‌కు రూ.5 లక్షలు

### కూలీ చేస్తేనె పూటగడవని కుటుంబం



దమ్మపేట, ఏజెన్సీ,మార్చి 28,ప్రభాతవార్త ;పేదోడికి పెద్ద కష్టం వచ్చింది.మండల పరిదిలోని గుర్వయి గూడెం గ్రామనికి చెందిన కాకాని రాజేష్ జయంతి దంపతులు కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తూన్నారు.వారిది నిరుపేద కుటుంబం.వారికి ఇద్దరు కుమారులు.చిన్న వాడైన కౌశిక్ (4) పుట్టినప్పటి నుండి అనారోగ్యమే.వారికి తెలిసిన డాక్టర్ల వద్ద చూపిస్తే వారు ఇక్కడ మావల్ల కాదు హైదరాబాద్ తీసుకు వెళ్లమన్నారు.2022లో వారి స్తోమతకు మించి హైదరాబాద్ లోని రెయిన్ బో చిల్డ్రన్ హార్ట్ హస్పిటల్ లో చూపించారు.హస్పిటల్ వారు బాబు కి హార్ట్‌లో రంద్రం ఉంది ఆపరేషన్ చేయలని,ఆపరేషన్‌కు 5,లక్షల వరకు అవుతుందని తెలిపారు.తన అర్థిక స్తోమత సరిపోక తిరిగి తన స్వగ్రామనికి వచ్చారు.తన పేదరికనికి తననే తిట్టుకుంటు తన బిడ్డను కాపాడమని తను నమ్మిన దేవుడి పై బారంవేసి ఇప్పటి వరకు గడిపారు.కాని విది వక్రించింది.తన కోడుకు ఆరోగ్యం రోజు రోజుకు క్షిణిస్తూంటే తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారయణను కలిశారు.ఆయన స్పందించి హైదరబాద్ కేర్ హస్పిటల్ వారితో మాట్లాడారు.కాని హైదరబాద్ హస్పిటల్‌కి వెళ్ళటనికి తన వద్ద చిల్లిగవ్వ కూడా లేక పోవటంతో హర్థిక సహయం చేసే దాతలకోసం ఎదురు చూస్తూన్నారు.విషయం తెలుసుకున్నా గ్రామస్తూలు,పాఠశాల హేచ్ ఎం సిబ్బంది,విద్యర్థులు,వేరె పాఠశాలలకు చెందిన ఉపాద్యాయులు,రూ;10900,లు గ్రామస్తూలచేతులమీదుగా హర్థిక సహయన్ని అందించారు.కౌశిక్ గుండె ఆపరేషన్ కోరకు దాతలు హర్థిక సహయం చేయలని కోరాడు.తన పోన్ పే కు డబ్బులు పంపలను కున్నావారికి 9912281667,ఇ నంబర్ కి పంపగలరని కాకాని రాజేష్,జయంతి దంపతులు కోరారు.

# కౌన్సిలర్లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





సత్తుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన కౌన్సిలర్లు షేక్ చాంద్‌పాషా, నడ్డి జమలమ్మ కో ఆప్షన్ సభ్యుడు తడికమళ్ల ప్రకాష్‌రావులు ఆనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావులు వారి సగృహాలకు వెళ్లి గురువారం పరామర్శించారు. 8వ వార్డు కౌన్సిలర్ షేక్. చాంద్‌పాషా ఇటీవల ఎన్టీఆర్ నగర్‌కు చెందిన వ్యక్తులు ఇటీవల దానిలో అడ్డగించి దాడి చేసిన సంఘటనలో చాంద్‌పాషాకు స్వల్ప గాయాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే అనారోగ్యానికి గురైన వార్డు కౌన్సిలర్ నడ్డి జమలమ్మ, కో ఆప్షన్ సభ్యులు తడికమళ్ల ప్రకాష్‌రావులను పరామర్శించి ఆ రోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సండ్ర వెంట బీఆర్ఎస్ మండల యూత్ అ ధ్యక్షులు వల్లభనేని పవణ్, టౌన్ పార్టీ అధ్యక్షులు షేక్. రఫి, కౌన్సిలర్లు అద్దంకి అనీల్, జి. రఘు, దేవరపల్లి ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు, పాలకుర్తి రఘు, కంటె అప్పారావు, మోదుగు పుల్లారావు, పర్వతనేని వేణు, మాధురి మధు, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దమ్మపేట బస్టాండ్‌కు పూర్వ వైభవం

### బస్టాండ్‌కు వస్తున్న ఆర్‌టిసి బస్సులు



దమ్మపేట, మార్చి 28, ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్‌కు పూర్వ వైభవం సంతరించుకుంది. దాదాపు 30ఏళ్ళకు పైగా నిర్మించబడ్డ ఈ ఆర్‌టిసి బస్టాండ్‌కు గత కొన్నేళ్ళుగా ఆర్‌టిసి బస్‌లు బస్టాండ్ ప్రాంగణంలోకి రావడంతో అసలు ఇక్కడ బస్టాండ్ ఉందనే విషయాన్ని మర్చిపోయారు. దీంతో ఆర్‌టిసి బస్టాండ్ చెత్తా చెదారంతో అద్వానంగా తయారైంది. ఈ క్రమంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. మద్యలో అప్పుడప్పుడు స్థానికుల విజ్ఞప్తుల మేరకు కంటి తుడుపు చర్యగా బస్‌లు అలా వచ్చి అలా కొన్ని రోజులు వెళ్ళిపోయేవి. ఇటీవల అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి స్థానికుల ఇబ్బందులను తెలుసుకున్నారు. వెంటనే బస్టాండ్‌కు బస్‌లు వచ్చేలా చూడాలని సత్తుపల్లి డిపో మేనేజర్‌కు సూచించారు. ఇందులో భాగంగా ఆర్‌టిసి బస్టాండ్‌ను డిపో యాజమాన్యం శుభ్రం చేపించింది. ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా క్లీన్ చేపించింది. దమ్మపేట మీదుగా వెళ్ళే ప్రతీ బస్ బస్టాండ్ ప్రాంగణంలో ఆగి వెళ్ళేలా అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో దమ్మపేట మీదుగా వెళ్ళే అశ్వారావుపేట, కొత్తగూడెం, పాల్వంచ, భీమడోలు తదితర బస్‌లు బస్టాండ్ ప్రాంగణంలో ఆగాయి. ప్రయాణీకులు కూడా ఇక్కడకు వచ్చి బస్‌లు ఎక్కుతున్నారు. దీంతో దమ్మపేట బస్టాండ్ ప్రయాణీకులతో కళ కళ లాడుతుంది.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె


అశ్వారావుపేట అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మండలంలో పర్యటించారు. మండలంలోని గాండ్లగూడెంలో పర్యటించిన ఆయన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలో కలియ తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి, జూపల్లి ఉపేంద్ర, చిన్నంశెట్టి సత్యనారాయణ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ బోరు కేబుల్ వైర్ చోరీ

అశ్వారావుపేట రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:



మండల పరిధిలోని అల్లిగూడెం గ్రామంలో ఓ రైతుకు చెందిన పొలంలో విద్యుత్ మోటర్ కేబుల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన పూనెం రాములుకు చెందిన పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి దాదాపు 70 అడుగుల మేర విద్యుత్ కేబుల్ వైర్‌ను కట్ చేసి ఎత్తుకెళ్ళిపోయారు. దీంతో బాధిత రైతు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పలు సేవాకార్యక్రమాలు చేసిన వైస్ యంపిపి



దమ్మపేట రూరల్ ,మార్చి 28 ప్రభాతవార్త : నిరుపేదలకు ,మహిళలకు నూతన వస్త్రాలను అందించి ఆర్థిక సహాయం అందించారు దమ్మపేట వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు. తన వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా పంచాయితీ మహిళా సిబ్బంధికి, అనాధలకు నూతన వస్త్ర దానం చేయడం పరిపాటిగా మారిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే తన స్వంత ఖర్చులతో వడ్లగూడెం సమీపంలో ఉన్న శ్రీ రంగనాధ ఆశ్రమంలో నిరుపేద వృద్దులకు అన్నసంతర్పణ చేయించారు. తదుపరి గూడులేని నిరుపేద కుటుంభానికి చెందిన దాగం రామాచారి కుటుంభానికి నూతన వస్త్రాలను , వారి ఆడపిల్లలకు ఆర్థిక వితరణ చేశారు. వైస్ ఎంపిపి దంపతులు భానుమతి,మల్లికార్జునరావులను రంగనాధ ఆశ్రమ పూజారులు ఆశీర్వదించారు.

## ముష్టిబండలో వీరవెంకయ్య 32వ వర్ధంతి



దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుడు అమరజీవి కామ్రేడ్ రావి వీరవెంకయ్య 32వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రావి స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య ఆవిష్కరించారు. రావి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రావి వీరవెంకయ్య పార్టీకి చేసిన సేవలు, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాల గురించి పుల్లయ్య వివరించారు. ఆనాటి అశ్వారావుపేట జమీందారుకి వ్యతిరేకంగా పేదల తరపున సిపిఎం పార్టీ జెండాను భుజాన వేసుకొని తన ప్రాణం ఉన్నంత వరకూ ఎర్రజెండా ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఎండకడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని అన్నారు. ఈ కార ్యక్రమంలో పిట్టల అర్జున్‌రావు, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, జగన్నాధి శ్రీనివాసరావు, రావి వీర వెంకటేశ్వరావు, లచ్చున్న, చిట్యారావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా పోశి

అశ్వారావుపేట రూరల్, మార్చి 28, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షునిగా తమ్మిశెట్టి పోశి నియామకం కాబడ్డారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎం జితేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని పోశి అందుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవాదళ్ నూతన అధ్యక్షులు కృషి చేయాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

*-బెల్ట్ షాపులు, గంజాయి నియంత్రణకు విస్తృతమైన చర్యలు- 9 బైండోవర్ కేసులు నమోదు*
*-ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి- జిల్లాలో 24గంటలు నిఘా*
*-12ఎఫ్ఎస్‌టి 15ఎస్ఎస్‌టీ, 2ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్‌ఫోస్టు -ఖమ్మం సీపీ సునీల్‌దత్*





**కారేపలి, మార్చి 28, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతల పరిరక్షణకై విస్తృతమైన చర్యలు చేపట్టామని ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్‌దత్ అన్నారు. సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన అనంతరం గురువారం కారేపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించి కేసుల వివరాలు పరిశీలించి ఎస్సై రాజారాం అడిగి తెలుసుకున్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సీపీ విలేకరులతో మాట్లాడుతూ.... సింగరేణి మండలంలో రౌడీ షీటర్లకు సంబందించి 9బైండ్ఓవర్ కేసులను నమోదు చేశామన్నారు. ఎన్నికల వేళ గ్రామాల్లో పూర్తి స్థాయిలో బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామాల్లో సంఘటనలకు సంబందించి పోలీసులకు సమాచారం చేరవేస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలన్నారు. జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దుల్లో పటిష్టమైన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ ఫోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని నగరం నుంచి వెలుతున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50వేలకు మించి నగదు తీసుకువెళ్ళరాదని, పెద్ద మొత్తంలో నగద, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12ఎఫ్ఎస్టీ, 15ఎస్ఎస్టీ, 2ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, 24+7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

# పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద శక్తులకు కట్టడి చేయాలి...



**కారేపల్లి, మార్చి 28, ప్రభాతవార్త :** దేశం ప్రశాంతంగా ఉండాలన్న కార్పొరేట్ దోపీడీని అడ్డుకోవాలన్నా ప్రజలకు కనీస ప్రజాస్వామ్యమైన దక్కాలంటే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మోడీ బీజేపీలను అధికారంలోకి రాకుండా బాధ్యత దేశ ప్రజలపై ఉందని, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ గురువారం పేర్కొన్నారు. స్థానిక కారేపల్లిలో జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశమంతా అల్లర్లతో అల్లకల్లోలంగా మారుతుందని భవిష్యత్ తరాల మెదల్లో విష బీజాలు నాటి పనిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 400ల సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని సిగ్గుగా ప్రకటిస్తున్న వైనాన్ని దేశ ప్రజలు పరిశీలించాలని ఆయన కోరారు. మన ధర్మాన్ని తీసుకొచ్చి ప్యూడల్ పద్ధతులు ప్రవేశెట్టాలని బీపీపీ ప్రయత్నిస్తుందని, నల్ల డబ్బు బయటికి తీసుకొస్తానన్న మోడీ తీసుకురాక పోగా అదికారంలోకి వచ్చాక అవినీతిని చట్టబద్ధత కల్పించి ఎలక్ట్రోబాండ్ల రూపంలో వేల కోట్లు కార్పొరేట్ వ్యక్తుల దగ్గర నుంచి దండుకున్నారని ఆయన అన్నారు. ఆకలి సూచికలు దేశం 120స్థానంలో ఉందని హ్యాపీ ఇండిపెండెన్స్‌లో కూడా 125స్థానంలో దేశం ఉందని ఇంత దరిద్రమైన పాలన అందిస్తున్న మోడీ సిగ్గు పడకు పోగా విశ్వగురు అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో దేశభక్తి ప్రజాతంత్ర వామపక్ష విప్లవ పార్టీలన్నీ పాసిస్ట్ బీజేపీను ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎస్‌వి రాకేష్, మండల నాయకులు ధరావత్ సక్రు, పులకాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, బాలు, బిక్కసాని భాస్కర్, రావుల నాగేశ్వరరావు, రంగ్య, చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశవాదులు, స్వార్ధపరులు పార్టీని వీడినా నష్టం లేదు

## బానోతు మదన్‌లాల్





**కారేపల్లి,మార్చి 28, ప్రభాతవార్త :** సింగరేణి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ.... కొంత మంది అవకాశవాదులు, స్వార్ధపరులు తమ సొంత ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీని వీడిన పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు. పడి లేచిన కెరటంలాగా బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్ధి నామా నాగేశ్వరరావుని బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. నేనెప్పుడూ ఊకడా 24/7 అందుబాటులోనీ ఉంటాను. ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన ఆదుకుంటానని, నా జీవితం ఎల్లప్పుడూ కూడా ప్రజలకు అంకితమని నేను ఏ రోజు కూడా పదవులు ఆశించే రాజకీయాలలో రాలేదన్నారు. ప్రజలకు సేవ చేయడానికి వేరే ఉద్యోగం లేదని, ఎప్పుడూ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని మదన్‌లాల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎస్‌కె గౌస్ఉద్దీన్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, ఎంపీటీసీ శంకర్, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, తాత వెంకన్న, జడల వెంకటేశ్వర్లు, డొంకన రవీందర్, పాటీ రాంబాబు, రవీందర్‌రెడ్డి, సైందులు, దారావత్ వికాస్, బానోత్ రాజేష్, స్వామి, చందు, హతిరం, గణతి సత్యం, ముతల్‌రావు, భూక్యా మదు, రవికుమార్, శంకర్, బాసింగ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**తుర్కపల్లి ప్రభాతవార్త:** దత్తాయపల్లి గ్రామంలో 50 సంవత్సరాలు పైబడిన వారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరికలు



**కారేపల్లి,మార్చి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయితీల వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. గురువారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి. గిద్దవారిగూడెం సహకార పరపతి సంఘం సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ యాదవ్, గుంపెల్లగూడెం యువ నాయకులు బానోత్ వీరన్న (చక్రం), ఎర్రబోడు ధారావత్ బద్దులాల్‌లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... ఇది ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త, నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, కల్తీ భద్రం, కల్తీ అరుణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి చుట్టూ సీసీ రోడ్డు

**కారేపల్లి,మార్చి 28, ప్రభాతవార్త :**



కారేపల్లి గ్రామంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో మంజూరైన ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్‌లు శరవేగంగా జరుగుతున్నట్లు కాంగ్రెస్ నేతలు కారేపల్లిలో గురువారం సిసి నిర్మాణాలు జరుగుతున్న క్రమంలో బోడ్రాయి వద్ద వేస్తున్న సీసీ రోడ్డు వల్ల బొడ్రాయి అడుగుమట్టం దిగువకైంది. దీంతో గ్రామ పెద్దల సూచన మేరకు కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అక్కడకు వెళ్ళి బొడ్రాయి చుట్టూ సీసీ వేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 3నెలల సమయంలోనే ఇంత పెద్ద ఎత్తున సీసీ రోడ్ల నిర్మాణం జరగడం సంతోషంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తొగర శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం

**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంను గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవంను అత్యంత సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. వేద పండితులు భక్తులు, గ్రామస్తుల సమక్షంలో ఆలయంలో ఉత్సవ మూర్తులకు కళ్యాణాన్ని నిర్వహించారు. దీంతో గ్రామంలో కోలహాలంతో పాటు పండుగ వాతావరణం, ఆథ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. తొలుతప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. మహా అన్నదానం కూడా నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లిని మేళ్లతాళ్లలు, డప్పు వాయిద్యాలతో ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి చెందిన పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కృష్ణ యాదవ్, పుచ్చకాయల బాబు, వెంకటకృష్ణ, శ్రీను, కోటయ్య, ఎర్రబోయిన నాగేశ్వరావు, వీరనాగులు, అర్చకులు తుంగతుర్తి ప్రసాద్, రామకృష్ణ శర్మ, ముత్యం రామకృష్ణ, వంశీ, ఉదయ్, వంకాయలపాటి ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

### ఉద్యానవన శాఖలోనూ, వ్యవసాయ శాఖలోనూ

# క్షేత్రస్థాయి సిబ్బంది జాడేది...?





పెనుబల్లి, మార్చి 28, ప్రభాతవార్త

ప్రభుత్వం ఉద్యానవన శాఖలోనూ, వ్యవసాయ శాఖలోనూ క్షేత్రస్థాయిలో రైతులకు సూచనలు, సలహాలు అందించేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బందిని నియమించడం తప్ప గ్రామాల్లో వారి జాడ మాత్రం కానరావడం లేదు. ముఖ్యంగా ఉద్యానవన శాఖలో మండల స్థాయి అధికారులు కాని, వారి క్రింది స్థాయి సిబ్బంది కాని ఉద్యానవన క్షేత్రాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చిన దాఖలాలు లేవు. దీంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మామిడి రైతులు ఇప్పటికే పది సార్లు పై మందులను పిచికారి చేసి, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టారు. పూత, పిందె నిలవడానికి మందులు స్ప్రే చేయడానికి ఎకరాకు రూ. 20 నుండి రూ. 30 వేలు ఖర్చు పెట్టారు. అయినా ఫలితం లేదు. కనీసం పెట్టిన ఖర్చులు కూడా రావని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. సంవత్సరానికోసారి వచ్చే మామిడి పంటపై రైతులు ఆగస్టు, సెప్టెంబర్ నెల నుంచే పెట్టుబడి పెడుతూ మందులు పిచికారి చేస్తూ సాగు చేస్తున్నారు. ఇటువంటి రైతులకు ఉద్యానవనశాఖ నుండి తగు సూచనలు, సలహాలు శూన్యం. అదే విధంగా రైతాంగం సంవత్సరంలో 360 రోజులు ఆదాయం వస్తుందని ఆశపడి, మామిడి తోటలను నరికివేసి, పామాయిల్ వైపు దృష్టి సారించారు. దృష్టి సారించిన రైతులు పామాయిల్ సాగులో వచ్చే చీడ పీడలను ఎదుర్కోలేక ఇప్పటికే విసిగిపోయి పామాయిల్ కంటే మామిడి సాగే మేలని చర్చించుకుంటున్నారు. పామాయిల్ సాగులో ముఖ్యంగా మువ్వకుళ్ళు తెగులు, కొమ్ము పురుగులు నిత్యం రైతాంగాన్ని పీడిస్తున్నాయి. అదే విధంగా ఎలుకల బెడద వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎకరాకు పామాయిల్ పెట్టుబడి కూడా సంవత్సరానికి రూ. 20 నుండి రూ. 30 వేల వరకు ఖర్చువుతోంది. కాని ప్రభుత్వం నుండి అందే సహాయం మాత్రం శూన్యం. 2020-21లో పామాయిల్ మొక్కలు వేసిన రైతులకు నేటి వరకు ప్రభుత్వం ఇచ్చే అరకొర సబ్సిడి నేటి వరకు వారికి అందలేదు. అదే విధంగా రైతులకు కావాల్సిన సాంకేతిక సూచనలు, సలహాలను అందించడంలో ప్రముఖ పాత్ర వహించాల్సిన క్షేత్రస్థాయి అధికారులు, మండల అధికారులు, జిల్లా అధికారులు ఏనాడూ రైతులకు అందుబాటులో లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు రైతాంగానికి సాయం చేస్తున్నామని చెప్పడమే తప్పా చేసేది గోరంతా, చెప్పేది కొండంతా.. అన్నట్లు ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉద్యానవన శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉన్న రైతు వేదికల ద్వారా తరచుగా అవగాహనా కార్యక్రమాలు, సాంకేతిక సమాచారం అందిస్తూ రైతుల సమస్యలపై దృష్టిపెట్టాలని రైతాంగం కోరుకుంటుంది.

# అనుకున్నదొకటి.. అయ్యిందొకటి..!

### కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుకు ఊడిందన్న చందాన మల్లూరుతండా హెచ్ఎం పరిస్థితి.



తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుకు ఊడిందన్న చందాన మండల పరిధిలోని మల్సూరు తండా యూపిఎస్ పాఠశాల హెచ్ఎం పరిస్థితి. ఏడు తరగతులు ఒకే భవనం ఉండగా అదనంగా మరో గది నిర్మించగా అది వర్షానికి కురవడంతో నీళ్ళు లోనికి వస్తున్నాయి. దీనికి తోడు పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరడంతో జిల్లా కలెక్టర్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించడం కోసం వస్తున్నారని తెలుసుకున్న హెచ్ఎం అన్నపూర్ణ తన పాఠశాలను కలెక్టర్‌కు చూపించి భవనం మంజూరు చేయించుకోవాలని కృత నిశ్చయంతో పేరులోనే అన్నపూర్ణగా ఉన్న హెచ్ఎం కలెక్టర్‌కు ఆమె చేత్తో భోజనం వడ్డించి పాఠశాల మంజూరు చేస్తారనే ఆశతో ఉండగా కలెక్టర్ కూడా పిల్లలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని ముందుగా గుడ్డును ఆరగించారు. ఆ తరువాత పిల్లలతో కలిసి భోజనం చేసి, వెళ్ళేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పాఠశాల ఆవరణలో నూతన పంచాయతీ భవనం కలెక్టర్ కళ్ళకు ఆగ్రహం తెప్పించింది. ఒక్కసారే కలెక్టర్ పంచాయతీ భవనం పాఠశాల ఆవరణలో నిర్మించకూడదనే విషయం మీకు తెలియదా.. మీరేమి చేస్తున్నారని మండిపడటంతో హెచ్ఎం ఆశలన్నీ ఒక్కసారే ఆవిరి కావడంతో పాటు బిల్డింగ్ నిర్మించడంలో నిర్లక్ష్యం వహించినందుకు ఓ దశలో సస్పెన్షన్ చేయాల్సి వస్తుందనే హెచ్చరికలు కలెక్టర్ నోటి ద్వారా రావడంతో హెచ్ఎం పరిస్థితి దయనీయంగా తయారైంది. పాఠశాలలో 1వ తరగతిలో నలుగురు, 2వ తరగతిలో ముగ్గురు, 3వ తరగతిలో ఇద్దరు, 4వ తరగతిలో ఆరుగురు, 5వ తరగతిలో ఒకరు, 6వ తరగతిలో ఒకరు, 7వ తరగతిలో ముగ్గురు విద్యార్థులు ఉండగా పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా ఓ ఉపాధ్యాయుడిని నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలకు డిప్టేషన్‌పై పంపించారు. మల్సూరుతండాలో మొత్తం గిరిజన విద్యార్థులతో పాటు పాఠశాల శిథిలావస్థకు చేరడంతో కలెక్టర్‌కు పాఠశాల స్థితిగతులు చెప్పి భవనం మంజూరు చేయించుకుందామనే అన్నపూర్ణ ఆశలు గల్లంతు కావడంతో పాటు ఆమెపై చర్యలు తీసుకునే వరకు రావడంతో ఉపాధ్యాయ వర్గాల్లో కలెక్టర్ పర్యటన ఆందోళన కలిగించింది. పాఠశాల ఆవరణలో పాఠశాల మినహా వేరే భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదనే విషయం కలెక్టర్ పర్యటనతో జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ తెలిసినట్లయింది.

## ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త

కల్లూరు పట్టణ పరిధిలోని రామనగర్‌లో గురువారం నిర్వహించిన శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడి ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భక్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే రాగమయిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, షేక్ యాకుబ్ అలీ, యాసా శ్రీకాంత్, దారా రంగా, షేక్ ఉస్మాన్, బైర్ల కాంతారావు, సంఘం రామకృష్ణ, నోటి కృష్ణారెడ్డి, పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, తోట సుబ్బారావు, మేకల సాంబశివరావు, గుండ్ల రవీంద్ర, బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, షేక్ యూసుఫ్, కె. బాల నాగేశ్వరరావు, షేక్ మైబు, నల్లగట్ల కిషోర్‌బాబు, గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఉపాధి కూలీలు సమస్యలపై ఉద్యమానికి సిద్ధం కండి



సత్తుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:

ఉపాధి హామీ కూలీలు తమ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఖమ్మంజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో గురువారం జరిగిన ఉపాధి హామీ కూలీల సభలో దండు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అందులో వ్యవసాయ కూలీల మరింత మూర్ఖంగా ప్రవర్తించిందని విమర్శించారు. పనులు నెలలు కొద్ది చేస్తున్నా వేతనాలు ఇవ్వడంలేదని, పనికి కావాల్సిన గడ్డపారలు, పారలు, తట్టలకు డబ్బులు ఇవ్వడం లేదని, కనీసం మంచినీళ్లకు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఒక రోజే రెండు సార్లు ఫోటోలు తీసి కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీ పనులలో భాగంగా సాదు లక్ష్మీ కాంత అనే మహిళ చెక్ డామ్ పనిలో కింద పడి దెబ్బ తగిలినా పట్టించుకోలేదని, ఎర్రగుళ్ల శేషమ్మ అనే మహిళకు కొడవలి తెగి గాయాలైనా క నీసం పట్టించుకునే నాదులే లేదరని విమర్శించారు. కూలీలకు కొలతలు లేకుండా రోజుకు రూ. 700 ఇవ్వాలని, అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ. 12000 వేల పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు తమ సమస్యల పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కూలీ సంఘం నాయకులు బంతు రమేష్, సత్యనారాయణ, మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు షేక్. రంజాన్‌బీ, వరలక్ష్మీ, నారాయణ స్వామి, చిట్టిమాది శ్రీనివాసరావు, భీమమ్మ, వెంకటేశ్వరరావు, కృష్ణవేణి, వెంకట రామారావు, ప్రసాద్, త్రినాథ్, అజయ్, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి



సత్తుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో శానిటైజర్స్ పేషెంట్ కేర్ సెక్యూరిటీలుగా పని చేస్తున్న సిబ్బందికి తక్షణమే వేతనాలు విడుదల చేయాలని భారత కార్మికక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి రామయ్య జిల్లా వైద్యాధికారికి గురువారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ 2023 సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్, 2024 సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి వేతనాలు మొత్తం 6 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, జీతాలు లేక కాంట్రాక్ట్ కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా కాంట్రాక్ట్ కార్మికుల స్థితి గతులు మాత్రం మారడం లేదని కార్మికుల కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. కార్మికులకు జీవో ప్రకారం కాకుండా కాంట్రాక్టర్లు ఇష్టం వ చ్చినట్లు వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పిఎఫ్‌లు అనే విషయం కూడా లేకుండా పోయిందన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని, పిఎఫ్‌లు ఇవ్వాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి, సీత, రవి, ప్రశాంత్, కళ్యాణ్, రాజేశ్వరి, కశింబి, కృష్ణవేణి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా గ్రానైట్ రవాణా - ధ్వంసమౌతున్న రహదారులు

## -పట్టించుకోని అధికారులు

*నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

గ్రానైట్ క్వారీల నుంచి నిరంతరం భారీ రాళ్ళను రవాణా చేస్తున్న లారీల వలన రహదారులు అధ్వాన్నంగా తయారౌతున్నాయి. పరిమితికి మించి లోడు తో లారీలు రవాణా చేస్తున్నందున రోడ్ల పైన గుంతలు పడుతున్నాయి. చిన్న వాహనాలు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. వర్షం వస్తే ఆ గుంటల్లో నీళ్ళు నిలిచి నీటి గుంటగా మారి కనిపిస్తుంది. కొన్ని సార్లు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇష్టానుసారంగా గ్రానైట్ రవాణా సాగుతోంది. అయినా, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నేలకొండపల్లి మండలంలోని అప్పలనర్సింహపురం, కట్టుకాచారం, రాజారామ్‌పేట, చెరువుమాధారం, కొరట్లగూడెం, బోదులబండ గ్రామాల వద్ద గల గ్రానైట్ క్వారీల నుంచి భారీగా లారీలు గ్రానైట్ రవాణా చేస్తున్నాయి. సూర్యాపేట జిల్లా చిమ్మిర్యాల నుంచి బుద్దారం,



నేలకొండపల్లి మీదుగా ఖమ్మం వైపుకు గ్రానైట్ లోడుతో తరచూ వెళ్తున్నాయి. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షేర్‌మహ్మద్‌పేట సమీపం లోని గ్రానైట్ క్వారీ నుంచి మండలం లోని అప్పలనర్సింహపురం మీదుగా ఖమ్మం వైపుకు గ్రానైట్ లారీలు రవాణా సాగిస్తోన్నాయి. ఫలితంగా రహదారులు గుంతలమయ మౌతోన్నాయి. దీనికి తోడు అత్యధిక వేగంతో గ్రానైట్ లారీలు వెళ్తుండటంతో దుమ్ము, ధూళి బాగా లేస్తో ంది. ఇతర వాహనదారులు, పాదచారులు భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో ఈ లారీల వేగానికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. సామర్ధ్యానికి మించి గ్రానైట్ లోడుతో తరలిస్తున్న లారీలను నియంత్రించాలని వివిద గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నూతన మంచినీటి బోరు పనులు ప్రారంభం

*నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

ఎట్టకేలకు అనాసాగరం గ్రామంలో ప్రజల దాహోర్తిని తీర్చేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నూతన మంచినీటి బోరు మంజూర్ చేసారు. దీంతో గురువారం మంచినీటి బోరు పనులను గ్రామ పంచాయతీ వారు ప్రారంభించారు. అనాసాగరం గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామ ప్రజలు తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం పై గ్రామ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో సమస్య పరిష్కరించాలని మండల పరిషత్ అధికారులకు వినతిపత్రం అందచేసిన విషయం విధితమే. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే గ్రామస్తులను సమీకరించి ప్రత్యక్ష ఆంధోళన చేస్తామని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈవిషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ కమీషనర్ వెంటనే స్పందించి అనాసాగరం గ్రామంలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని



మండల పరిషత్ ఆధికారులను ఆధేశించారు. దీంతో రూ.1లక్షా 70వేల వ్యయంతో గ్రామంలో మంచినీటి బోరు ఏర్పాటు పనులు చేపట్టారు. ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా గ్రామంలో నూతనంగా మంచినీటి బోరు ఏర్పాటు చేసి ప్రజల దాహోర్తిని తీర్చేందుకు కృషి చేయడం పట్ల అనాసాగరం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీలో అంచలంచెలుగా ఎదుగుతున్న భట్టు

## అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా నియామకం

*కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భట్టు నాగేశ్వరరావు అంచలంచెలుగా ఎదుగుతున్నారు.ఆయన కృషి, పట్టుదలను గుర్తించిన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించింది.దీంతో కమలం శ్రేణులు, అభిమానులు, గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన భట్టు నాగేశ్వరరావును పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మెద్చల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ పార్టీ అందుకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం జారీ చేశారు.ఈ సందర్భంగా భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ....తనపై నమ్మకం ఉంచి మెద్చల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్‌గా నియమించిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్ధి



ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సైనికుడిలా పనిచేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో, తండాలలో హరిజన, గిరిజనులందరిని కలుపుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పిస్తూ గిరిజన నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ అమర్‌సింగ్ తిలావత్ సలహా,సూచనలతో మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్‌రెడ్డి సూచనలతో మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సలహా, సూచనలతో రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి సంప్రదింపుతో అలాగే గిరిజన మోర్చా రూరల్ జిల్లా అధ్యక్షులు కేతావల్ సుధాకర్ నాయక్, రాజ బొల్లారం గిరిజన మండల నాయకులు గోపినాయక్, చందర్‌నాయక్, మేడ్చల్ మున్సిపాలిటీ గిరిజన మోర్చా నాయకులు రతన్ రాథోడ్ ఘనపూర్ గిరిజన మోర్చా నాయకులు నర్సింహానాయక్ 5మండలాలలోని గిరిజన మోర్చా నాయకులందరిని కలుపుకొని మల్కాజ్‌గిరి గడ్డపైన కాషాయపు జెండాను రెపరెపలాడించి ఈటెల రాజేందర్ గెలుపుకు కలిసికట్టుగా అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక పార్లమెంట్ సీట్లను గెలుచుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహుమతి ఇచ్చే సందర్భంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సీటు తప్పకుండా ఉంటుందని ధీమాను వ్యక్తం చేశారు.ప్రతి బీజేపీ కార్యకర్త కష్టపడి పనిచేసి ఉద్యమ నేత ఈటల రాజేందర్‌ను గెలిపించుకొని మల్కాజగిరి పార్లమెంట్‌ను సస్యశ్యామలం చేసుకుందామని పిలుపునిచ్చారు.

# వల్లబి చెక్‌ఫోస్ట్‌ను సందర్శించిన రూరల్ ఏసీపీ

*ముదిగొండ,మార్చి 28, ప్రభాతవార్త :*

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర బోర్డర్ అయిన వల్లభి చెక్‌ఫోస్ట్‌ను గురువారం ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆంద్రా నుంచి వస్తున్న వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎస్సై జి నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేత ఉన్నం



*నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

సీనియర్ జర్నలిస్టు స్వర్గీయ తోళ్ళ బుచ్చాలు కుమారుడి వివాహంను పురస్కరించుకుని గురువారం మంద్రాజుపల్లి లోని వారి స్వగృహం నందు నూతన వధూవరులు తోళ్ళ శ్రీనివాస్, బ్యూలా దంపతులను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆశీర్వదించారు. నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నూతన వధూవరులను స్దానిక జర్నలిస్టులు అత్తులూరి హనుమంతరావు, డేగల వెంకటేశ్వర్లు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, చిర్ర ముక్కంటి, తుమ్మ ఉపేందర్ ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## రాయలను సన్మానించిన ఎంపిటిసి మెంబర్‌లు



*నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

రాష్ట్ర గిడ్డంగులశాఖ సంస్థ చైర్మన్‌గా నియామకమైన టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావును ఖమ్మం నగరం నందు గురువారం కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, మండల కాంగ్రేస్ ఆఫీస్ ఇంచార్జ్ రాయపూడి నారాయణరావు కల్సి వెళ్ళి పుష్పగుచ్ఛంను అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మీరు నాకు తోడుగా నిల్చారని చెప్పారు. కాంగ్రేస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. అదే నాకు సంతోషమని చెప్పారు. ఈ సన్మానం, సత్కారాల కంటే మన ఆత్మీయత చాలా గొప్పదని ఆయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కవిత, హరిప్రియ

*కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన జగన్నాథ్‌తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ అజ్మీరా రామకోటీ కుమారుడు అజ్మీరా సతీష్, వసంతల వివాహం లో మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి మాలోత్ కవిత, ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ పాల్గొని నూతన వధూవరులను గురువారం ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో మండల, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ధనియాకుల హన్మంతరావు, అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, మూడు కృష్ణప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, కన్నమాల రాంబాబు, బత్తుల వెంకటస్వామి, మంచాల వెంకన్న, ఏన్నమాల కృష్ణ, ముప్పాల రాము, దేవెండ్ల కృష్ణయ్య, కాట్రాల రాంబాబు, గుది సూర్యం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్1లోగా ప్రారంభించాలి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం,మార్చి28, ప్రభాతవార్త:-**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్1లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.గురువారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో రబీ ధాన్యసేకరణ కార్యచరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 151 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు,ఇట్టి కేంద్రాలు ఏప్రిల్ 1 నుండి అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. జిల్లాలో రబీలో 171357 మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు రానున్నట్లు అంచనా వుందని అన్నారు.ఐకెపి ద్వారా 28,పిఏసిఎస్ ద్వారా96,డిసిఎమ్ఎస్ ద్వారా 27 ధాన్య కొనుగోలు కేంద్రాలు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు.గన్ని బ్యాగులు,తూకం,తేమ యంత్రాలు,ప్యాడీ క్లినర్లు కేంద్రాలకు అందజేయాలన్నారు.కేంద్రాల బాద్యులకు శిక్షణ నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతున్న కేంద్రాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. సెక్టార్ల వారిగా ధాన్య రవాణాకు ట్రాన్స్ ఫోర్ట్ కాంట్రాక్టర్లను సిద్ధం చేయాలన్నారు. మిల్లర్లు ట్రాన్స్ ఫోర్ట్ కాంట్రాక్టర్లు, సంబంధిత వారితో సమావేశాలు చేపట్టాలన్నారు.కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీడ, తాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు.ఎఫ్ఏక్యూ ప్రకారం తేమశాతం ఉండేలా,తాల్ లేకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల,జిల్లా పౌరసంబంధాల అధికారి చందన్‌కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత,జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, డిఆర్డీవో సన్యాసయ్య,ఆర్డీవో ఆఫ్రీన్,డిఎం మార్కుఫెడ్ సునీత,అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం,మార్చి28, ప్రభాతవార్త:-**

ప్రభుత్వస్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు.గురువారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భూ రక్షణ బృందాలతో ప్రభుత్వస్థలాల పరిరక్షణపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి జాబితాను తగు చర్యల నిమిత్తం భూరక్షణా బృందాలకు అందజేసినట్లు,వాటిపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు.సమీక్షలో స్థలాల వారిగా అధికారులు చేపట్టిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్దీకరణ జీవో 59లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురైన చోట వెంటనే స్థలాలు స్వాదీనం చేసుకొని, ఫెన్సింగ్,సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రీయాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు.వైఎస్ఆర్ కాలనీలో ఎక్స్ సర్వీస్ మెన్‌లకు కేటాయించిన ఆసైన్డ్ భూమిపై సర్వే చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు.ఎన్ని ప్లాట్లు ఉన్నవి,ఎన్ని ప్లాట్లలో నిర్మాణాలు ఉన్నవి, ఎన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నది తనిఖీలు చేయాలన్నారు. ప్లాట్ల విషయమై ఆధారాలకు నోటిసులు ఇవ్వాలన్నారు.పువ్వాడ ఉదయ్‌నగర్‌లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు.టేకులపల్లి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో లబ్దిదారులు నివాసం లేని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు.ఈ సమావేశంలో అదనపుకలెక్టర్ బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి,శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్,యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహోత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పార్లమెంట్ ఎన్నికలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు



**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**క్రైంఖమ్మం, మార్చి28, ప్రభాతవార్త:-**

పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పక్కావ్యూహంతో ప్రణాళిక బద్దంగా పకడ్బందీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టామని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తెలిపారు.గురువారం ఆయన జిల్లాలో విస్తృతంగా వివిధ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మోహరించిన కేంద్ర పోలీస్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్‌పోస్టులు వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమీషనరేట్ పరిధిలో ప్రవేశించే అన్నిమార్గాల్లో చెక్‌పోస్టులను అప్రమత్తం చేశారన్నారు. జిల్లా నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారని నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి ఆధారం చూపించకుండా తరలించే నగదు,నగలు,ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తారని వివరించారు.ఎన్నికల నిబంధనల మేరకు 50వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని ఒకవేళ పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉన్న యెడల తప్పనిసరిగా సంబంధిత దృవపత్రాలు వెంట తీసుకురావాలని అన్నారు.జిల్లాలో 12ఎఫ్ఎస్‌టి,15ఎస్ఎస్‌టి రెండు ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు 10ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టులు, 8డిస్టిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని రాత్రింబవళ్లు గట్టి నిఘా ఏర్పాటు చేసి పోలీసులు ప్రజలు సహకరించాలని కోరారు.

## డిఎల్‌పిఓ వాసిరెడ్డిపై బిగుస్తున్న ఉచ్చు

**కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త**



గ్రామపంచాయతీలోనే షాపింగ్ కాంప్లెక్స్ వేలం విషయంలో మండలానికో రూల్ విధించి అక్రమాలకు పాల్పడ్డ కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి వాసిరెడ్డి ప్రభాకర్‌రావుపై ఉన్నతాధికారులు ఉచ్చు బిగించేందుకు సిద్దమవుతున్నట్లు తెలిసింది. కల్లూరు మేజర్ పంచాయతీలో 50 వరకు షాపింగ్ కాంప్లెక్స్ గదులుండగా గత నెలలో కమిటి ఆక్షన్ విధించడం కోసం డిఎల్‌పిఓకు ప్రతిపాదనలు పంపగా వేలం నిర్వహించేందుకు అనుమతి ఇచ్చారు. దీంతో పంచాయితీ కార్యదర్శి వేలం నిర్వహించడం కోసం ప్రచారం చేయించగా డిఎల్‌పిఓ పంచాయితీ స్పెషలాఫీసర్‌కు ఫోన్ చేసి వేలం వాయిదా వేయమని కోరడంతో వేలం నిలిపివేశారు. కల్లూరు డివిజన్ పరిధిలోని తల్లాడ కాంప్లెక్స్‌లో 14 గదులు ఉండగా ప్రతి సంవత్సరం వేలం నిర్వహిస్తుండగా గత నెలలో ఎంపిఓ వేలం నిర్వహించడం కోసం అప్‌సెట్ ప్రైజ్ కోసం డిఎల్‌పిఓకు పంపగా ఆయన ఆగమేఘాల మీద అప్‌సెట్ ప్రైజ్ ప్రకటించి వేలం వేసేందుకు ఆదేశాలిచ్చారు. దీంతో అధికారులు ఆగమేఘాల మీద వేలం వేశారు. అంతకు ముందు గదులు తమకే ఇవ్వాలని కాంప్లెక్స్ నుండి నిర్వాహకులు డిఎల్‌పిఓకు విన్నవించగా ప్రతి సంవత్సరం వేలం వేయాలని చెప్పిన డిఎల్‌పిఓ కల్లూరులో పది సంవత్సరాల నుండి వేలం వేయకుండా కాంప్లెక్స్ లో ఉంటున్న వారి నుండి ప్రతి సంవత్సరం అక్రమాలకు పాల్పడుతున్నారని తెలుస్తుంది. డివిజనల్ పంచాయితీ అధికారిగా అన్ని మండలాలకు ఒకే రూల్‌ను వర్తింపజేయకుండా తన ఇష్టానుసారంగా తన స్వంత రూల్‌ను ఏర్పాటు చేసుకుని మరో రెండు నెలల్లోనే పదవీ విరమణకు సిద్దమవుతున్న నేపథ్యంలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినవస్తున్నాయి. మండలానికి ఒకరిని ఇన్‌ఫార్మర్లుగా ఏర్పాటు చేసుకుని మండలంలోని పంచాయితీలలో ఉన్న లొసుగులను సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. కొంత మంది పంచాయితీ కార్యదర్శులకు నేరుగా ఫోన్ చేసి రూ. 2 వేలు అయిన పంపించమని అడుక్కునే స్థాయికి డిఎల్‌పిఓ చేరారని పంచాయితీ కార్యదర్శులు కొందరు ప్రభాతవార్తకు వివరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ డిఎల్‌పిఓ పంచాయతీ కాంప్లెక్స్ వేలం విషయాల్లో డివిజనల్ పరిధిలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కల్లూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా తల్లాడ మేజర్ పంచాయితీ సిబ్బంది ఓ మిల్లు నుండి రెండు నెలలకోసారి అతని ఇంటికి నిత్యావసర వస్తువులు కూడా పంపిస్తున్నారంటే ఆయన అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్ధమవుతోంది.

## రెజొనెన్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**ఖమ్మంవిద్యావిభాగం,మార్చి28, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలోని విడిఓస్ కాలనీలో రెజొనెన్స్ యూకేజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ గురువారం ఘనంగా జరిగాయి. చిన్నపిల్లలు వైద్యనిపుణులు బాబు రత్నాకర్ రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు బాబు రత్నాకర్ చిన్నపిల్లలు మనస్తత్వ ధోరణులు ఎలా ఉంటాయో వారు అడిగే ప్రశ్నలకు ఎలా స్పందించాలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పౌర సరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు, కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో1,11,369 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందనే అంచనాతో 128 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బీ గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2204, బీ గ్రేడ్ రకం 2183 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించినట్లు చెప్పారు. అనంతరం ధాన్యం కొనుగోలు మద్దతు ధర,నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ



పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డీసీవో కుర్షీద్, వ్యవసాయ అధికారి బాబురావు, జీసీసీ మేనేజర్ విజయ్‌కుమార్, తూనికలు, కొలతల అధికారి మనోహర్‌లు పాల్గొన్నారు.

# స్వయంభు నరసింహస్వామి పులిగుట్ట మహిమలు

**స్వామి వారిని చూస్తూ ఉంటే మిట్ట మధ్యాహ్నం ఓంకార ధ్వనిస్తూ ఉంటుంది**

**రాత్రి తాబేలును తాకితే ఎన్నో పరిష్కారాలు**

వైరారూరల్,మార్చి28,ప్రభాతవార్త: మండలంలోని గొల్లపూడి గ్రామ పొలిమేర్లలో గొల్లపూడి, పాలడుగు, గన్నవరం, బోనకల్ మండలం రావల్లి గ్రామాలకు సరిగ్గా మధ్యలో జనావాసాలకు దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో నెలకొని ఉన్న పురాతనమైన స్వయంభూ నరసింహ క్షేత్రం పులిగుట్ట. ఈ





స్వామి మహిమలు ఒకే గుట్టపై స్వామి రెండు చోట్ల స్వయంభూగా వెలసి యున్న క్షేత్రం ఇక్కడ స్వామికి ఈశాన్యంలో మొత్తం బండపై సహజంగా ఏర్పడిన పుష్కరిణి(కోనేరు) ఉంది. ఇది ఎప్పుడూ ఎండిపోలేదు. మిట్ట మధ్యాహ్నం తదేకంగా చూస్తూ ఉంటే స్వామి వారి నుండి ఓంకారం ఎల్లవేళలా ధ్వనిస్తూ ఉంటుంది. స్వామి



వెలిసిన నామాల మధ్య స్వామి వారి ఆకారం దర్శనమిస్తుంది. స్వామి మొదటగా వెలిసిన గుహ(మూల స్వామి) పౌన నరసింహుని ఆకారం స్పష్టంగా గోచరిస్తుంది. గుట్టను చీల్చుకొని మొలిసిన వేప మొక్క వద్ద చాలా చల్లటి వాతావరణం ఉంటుంది. సాయంత్రం పూట వేప చెట్టు చివరల మధ్య స్వామి ఆకారం లేశ మాత్రంగా దర్శనమిస్తుంది. గిరి ప్రదక్షిణ మార్గంలో గిన్నె చెట్టు దగ్గరలో గుట్టపై సహజ నామాలు గోచరిస్తాయి. కోనేటిపై రావణాసరుడు సీతాదేవిని అపహరించుకుపోయేటప్పుడు రథ చారలు ఏర్పడి(ఇప్పటికి అవి చూడొచ్చు). వాటి ఆధారంగా రామలక్ష్మణులు సీతాన్వేషణలో భాగంగా పులిగుట్టను సందర్శించి స్వామిని



అభిషేకించి ఇక్కడ రెండు శిలలు ఎలక చెట్టు, జమ్మి చెట్టు ప్రతిష్ఠించారని భక్తుల విశ్వాసం. సంతానలేమితో బాధపడే దంపతులు పెళ్లికాని యువతీ యువకులు ఇక్కడ మొక్కుకుంటే సంతాన ప్రాప్తి లభిస్తుందని భక్తులు నమ్మకం. వివాహం కాని వారు ఇక్కడ మొక్కుకుంటే పెళ్లిళ్ళు జరిగాయని చెబుతుంటారు. పశువులు కాని వస్తువులు కాని పోగొట్టుకున్న వారు పులిగొండ లక్ష్మీనరసింహుని మొక్కుకుంటే అవి దొరుకుతాయని ప్రతీక. ఉన్నత చదువులు కోసం విదేశాలకు వెళ్లాలి అనుకునే విద్యార్థులు ఇక్కడ మొక్కుకుంటే వీసా వస్తుందని చాలా మంది విద్యార్థులు ఇక్కడి స్వామి వద్దకు వస్తారు. వివాదాలు ఘర్షణలు ఏ విధమైన మానసిక సమస్యల విముక్తికైనా ఇక్కడ స్వామిని పూజించి ఇక్కడి రాతి తాబేలును దర్శిస్తే అవి పరిష్కారం అవుతాయి. ఈ స్వామి మహిమలు కోకొల్లలు. పులిగుట్టను చుట్టుప్రక్కల మండలాలు కాకుండా కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాల నుండి లక్ష్మీనరసింహస్వామిని సందర్శించి దర్శించుకుంటారు.

# వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు సిపిఐ నిరసన

**తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి లోన్ పేరుతో దోచుకుంటున్న వారిపై కేసులు నమోదు చేయాలి**

వైరా,మార్చి28,ప్రభాతవార్త: వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు తప్పుడు రిజిస్ట్రేషన్లు లోను పేరుతో దోచుకుంటున్న వారిపై కేసులు నమోదు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గోపాలరావు మాట్లాడుతూ వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత నాలుగు నెలలుగా జరుగుతున్న తప్పుడు రిజిస్ట్రేషన్‌లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అవినీతికి పాల్పడ్డ అధికారులు సస్పెండ్ చేయాలని లోను పేరుతో దోచుకుంటున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఏజెన్సీ గ్రామాల్లో జరిగిన రిజిస్ట్రేషన్‌లపై స్థాయిలో విచారణ జరపాలని గోపాలరావు డిమాండ్ చేశారు. నిబంధనలు విరుద్ధంగా పెద్ద ఎత్తున అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్ పట్ల విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించి అవినీతికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని అన్నారు. ఏజెన్సీ యాక్టివ్ 1/70 అమలులో ఉంటే దానికి విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండానే కుటుంబ సభ్యుల ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు లేకుండానే



రిజిస్ట్రేషన్ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కొణిజర్ల మండల ప్రభుత్వ భూములను గ్రామ కంఠ భూములను సైతం ఇళ్ళు లేకుండా రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు. వాటిపై కూడా విచారణ జరపాలని అన్నారు. కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయవచ్చునా అని ప్రశ్నించారు. కొంతమంది రిజిస్టర్ కార్యాలయం వదనద ఉన్న డాక్యుమెంట్ రైటర్లు ప్రైవేటు సంస్థలతో లోపాయకారిక ఒప్పందాలు ఏర్పాటు చేసుకొని ఏజెంట్లను పెట్టి బ్యాంకు లోన్ పేర్లతో ప్రజలను మభ్యపెడుతూ అందినంత వరకు దోచుకుంటున్నారని అసలు దళారి వ్యవస్థ దేనికోసం ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. అసలు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణలో డాక్యుమెంట్ రైటర్లు అనుకొని ఉండవచ్చా అని ప్రశ్నించారు. వెంటనే డాక్యుమెంట్ రైటర్లను ఖాళీ చేయించాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో కూడా దొంగ బ్లూప్రింట్‌ను సృష్టించి మున్సిపాలిటీ పరిధిలో కూడా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారని, వాటిపై విచారణ చేయాలని సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని గోపాలరావు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన అవినీతి రిజిస్ట్రేషన్లపై తప్పుడు రిజిస్ట్రేషన్‌లపై చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, రైతు సంఘం నాయకులు కొండా రామకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, దొబ్బల కృష్ణయ్య, బండారుపల్లి ముత్తనతయ్య, ముదు శ్రీనివాసరావు, చింతపల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సహస్రగళార్చన



పాల్వంచ అర్బన్, మార్చి 28 - ప్రభాతవార్త: జనహిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బేర లక్ష్మీ (కోలాటం లక్ష్మీ) ఆధ్వర్యంలో సామూహిక సహస్రగళార్చన పారాయణం నిర్వహించారు. మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయం ప్రాంగణంలో ఉన్న కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో గురువారం 340 మంది మహిళలు మూడు గంటల పాటు సహస్ర పారాయణం చేసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ జ్యోతి రంగ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు , వెలుగు



ప్రయాణం నిర్వాహకురాలు కొండూరు పద్మావతిలు పాల్గొన్నారు. కొత్తగూడెం, ఖమ్మం, సారపక, దమ్మపేట, అశ్వారావుపేట, విసన్నపేట ప్రాంతాల నుంచి వందలాది మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బేరా లక్ష్మీ (కోలాట లక్ష్మీ)ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బచ్చు హరీష, కొణిజర్ల కవిత, కొప్పరపు నాగేశ్వరి, కొత్తగుండ్ల తేజ, గద్దల కల్యాణి, రంగా సుష్మా, కొప్పరపు సునీత, వారణాశి ధనలక్ష్మీ, కొప్పరపు శ్వేత, చందా శ్రీదేవి, గద్దె వీరపారిజాతం, ముచూరు శ్రీలక్ష్మీ, పసుమర్తి నిర్మల పాల్గొన్నారు.

# అనుబోస్‌లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు



పాల్వంచ, మార్చి 28 - ప్రభాతవార్త: స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో ఒక రోజు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నునిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను టాస్క్ ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తమ కెరీర్ గురించి మరింత సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడంలో కొత్త లక్ష్యాలను సాధించడానికి వారిని ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ భరత్ కృష్ణ, డైరెక్టర్ అవని, ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, క్రాంతికుమార్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి ఏప్రిల్1,2 తేదీల్లో శిక్షణ

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 28 - ప్రభాతవార్త: లోకసభ ఎన్నికల విధుల కోసం ఎంపిక చేయబడిన సిబ్బందికి వచ్చేనెల 1,2 తేదీల్లో శిక్షణ ఉంటుందని, తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. భద్రాచలం నియోజకవర్గ సిబ్బందికి ప్రభుత్వ డిగ్రీకాలేజీలో పాల్వంచలో, పినపాక నియోజకవర్గ సిబ్బందికి పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో, అశ్వారావుపేట నియోజకవర్గ సిబ్బందికి కేటీపీఎస్ డీఏవీ పాఠశాల పాల్వంచలో, కొత్తగూడెం నియోజకవర్గ సిబ్బందికి మహిళా డిగ్రీ కాలేజీ కొత్తగూడెంలో, ఇల్లెందు నియోజకవర్గ సిబ్బందికి లక్ష్మీదేవిపల్లిలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీకాలేజీలో శిక్షణ ఉంటుందని అన్నారు. శిక్షణ కేంద్రంలోనే పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ 12లో విధిగా అప్లై చేసుకోవచ్చన్నారు. ఆర్డర్ కాపీ ఎపిక్ కార్డు జిరాక్సులతో హాజరుకావాలని, సిబ్బంది స్వీకరించిన ఫోన్ మెసేజ్‌లో ఏ విధమైన కరెక్షన్స్ ఉన్నా శిక్షణ కేంద్రంలో సంబంధిత అధికారులకు తెలియజేసి సరిచేయించుకునేందుకు వీలు ఉంటుందని, ఈ విషయాన్నిగమనించాలన్నారు.

## గోదావరి వరద ముంపు బాధితులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



గోదావరి వరద ముంపు బాధితులకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సీపీయం (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తారచంద్, రాంబాబు, ఆనంత రాములు, ముత్తయ్య, మనోజ్, రవి, వెంకటేష్; హతిరాం, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక విషయంలో శరతులు ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయి

### -సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రభుత్వం పెట్టిన ఉచిత ఇసుక పాలసీలో పెట్టిన షరతులు పేద ప్రజలకు నష్టం కలిగిస్తుంది. ఉచితంగా పేద ప్రజలు ఇంటి నిర్మాణానికి ఇసుకను వాడుకుని విధానంలో వాగులో లభించే ఇసుకను వాడుకోవాలని షరతుల్లో పెట్టడం నష్టాన్ని కలిగిస్తుందని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద మాస్‌లైన్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ అన్నారు. మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం గ్రామంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ .. వాగుల్లో లభించే ఇసుక నాణ్యతతో ఉండదని, ఆ ఇసుకతో పటిష్టమైన నిర్మాణాలు చేయడం సాధ్యం కాదని వాగులు లేని ప్రాంతాల్లో ప్రజలు ఇసుక అవసరాలు ఎలా తీర్చుకోవాలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, గోదావరి, ఇతర నదుల నుంచి ఇసుకను ప్రజల అవసరాల నిమిత్తం ఉచితంగా వాడుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దాసరి సాయన్న, డివిజన్ నాయకులు మునిగెల శివప్రశాంత్, మునేశ్వరరావు, రామచిట్టి, కన్నయ్య, బుజ్జి,బాబు, సున్నమ్మ, రత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీలో ఉన్న సీతానగరం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూరిళ్ళు దగ్ధం అయ్యింది. దీంతో నిరాశ్రయులైన పేద వృద్ధ దంపతులు కొప్పుల నీలంలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తామని, ఈ సందర్భంగా నాయకులు ఆ దంపతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, పర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కనుబుద్ది దేవా, బత్తుల శోభన్‌బాబు, గనగం రఘు, కవలం భద్రయ్య, జిలకర్ర స్వర్ణలత, పొడియం మురళి, తదితరులు పాల్గొన్నారు.



## హిందుస్థాన్ పెన్సిల్ ప్రైవేట్ లిమిటెడ్

### ఆధ్వర్యంలో దివాలి ప్రిమియం లీగ్

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి28, ప్రభాతవార్త:-*



నగరంలోని శ్రీశ్రీశ్రీహోటల్ నందు హిందుస్థాన్ పెన్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో దివాలి ప్రిమియంలీగ్ 2023-24 ప్రారంభిస్తునా న్రు.దీనికి ముఖ్యఅతిధులుగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్నికృష్ణారావు, నాళ్ల రంగారావులు జ్యోతి ప్రజ్వలన



కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఖమ్మం, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, నల్గొండ,సూర్యాపేట,రిటైల్‌షాప్ యాజమాన్లకు నిర్వహించిన లక్కీడ్రాలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి లాప్‌టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్ టీవి,తృతీయ బహుమతి మొబైల్‌ఫోన్ అందించడం జరిగింది.సీనియర్ జనరల్ సేల్స్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి కామేష్, వ్యాపారవేత్తలు రాము,రఘు,నాళ్ల రోహిత్,అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాలు

*రఘునాథపాలెం,మార్చి28,ప్రభాతవార్త:-*



సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు జిల్లా అధికారి ఆదేశాల మేరకు గురవారం సామూహిక సీమంతాలకు శ్రీకారం చుట్టారు.రఘునాథపాలెం సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పరిస సీతారత్నం ట్రస్టు నిర్వహకులు పరిస పుల్లయ య్ ఆధ్వర్యంలో రఘునాథపాలెం 3వ అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు చేశారు. సీమంతానికి కావాల్సి న పూలు,పండ్లు గాజులు,చీర,సారే ట్రస్ట్ తరుపున అందజేశారు.ఈ కేంద్రానికి ఉచితంగా చాపలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపివో కవిత,సూపర్‌వైజర్ కృష్ణకుమారి,పల్లెదవాఖానా డాక్టర్ ఉషారాణి, కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు గర్భిణీలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్‌సీడ్ డైరక్టర్‌తో యుగంధర్

*రఘునాథపాలెం, మార్చి28, ప్రభాతవార్త:-*

ఖమ్మం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రిసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కె.మాదుర్‌తో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయిల్‌సీడ్స్ సంబంధించిన నివేదికను వివరిస్తూ అందజేశారు.



## ఎస్‌ఆర్ స్పోకెన్ ఇంగ్లీష్ అకాడమీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా కార్పొరేటర్ షేక్ మక్బూల్

*కార్పొరేషన్, మార్చి28, ప్రభాతవార్త:-*



ఖమ్మంనగర పాలక సంస్థ పరిధిలో 23వ డివిజన్‌లో మిషన్ హాస్పిటల్ ఎదురుగా ఎస్‌ఆర్ స్పోకెన్ ఇంగ్లీష్ ఆకాడమీ ఇన్‌స్టిట్యూట్‌ను కొలనుపాక శ్రీనివాసరావు,రమాదేవి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ ఆకాడమీ ద్వారా ఇంగ్లీష్ గ్రామర్, మ్యాడ్స్,ఫిజిక్స్ వంటివి దూర ప్రాంతాలకు వెళ్లకుండా



ఖమ్మం నగరం నడిబొడ్డున మిషన్ హాస్పిటల్ ఏరియాలో ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయమని వారు తెలిపారు.ఈ ఇనిస్టిట్యూట్‌లో 8నుంచి ఇంటర్ వరకు స్పెషల్ క్లాసులు, 9నుంచి పిజి వరకు సమ్మర్ స్పెషల్ క్లాసులు నిర్వహించబడును.ఈ నిర్వహణలో స్పీడ్ రీడింగ్, టెక్నిక్‌క్లాసులు విద్యార్థులకు నేర్పబడునని మేనేజ్‌మెంట్ కొలనుపాక శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ షేక్ మక్బూల్‌ను నిర్వహకులు శాలువతో సత్కరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంగ్లీష్ ట్యూటర్ సంధ్యారాణి, మాథ్స్‌ట్యూటర్ వి.రమాదేవి,జివివిఎల్ నర్సింహారావు,బండారు శ్రీనివాసరావు, తిరుమలశెట్టి జయ ప్రకాష్, పరమేశ్వరరావు, బబ్బులు, లాలా,అక్బర్,ఉమ్మనేని రాంబాబు,దాసరి నాగేశ్వరరావు, దాసరి శివ,మురళి,తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడనగర్‌లో ప్రభుత్వ భూమి విక్రయం

### పోలీస్‌స్టేషన్‌లో రవిపై కేసు నమోదు

*రఘునాథపాలెం,మార్చి28, ప్రభాతవార్త:-*

ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను అక్రమంగా తన పేరు మీద వ్రాయించుకొని వేరే వ్యక్తులకు అధిక ధరలకు విక్రయించి ప్రభుత్వాన్ని మోసగించిన ఓ వ్యక్తిపై గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది.రఘునాథపాలెం తహాశీల్దార్ లూదర్ ప్రాన్సెస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి.రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్‌నగర్ కాలనీకి చెందిన కాంపాటి రవి అనే వ్యక్తి సర్వే నెంబరు 192లో ప్రభుత్వభూమి కలదు.అట్టి భూమిని గతంలో ఇంటి స్థలాల కోసం కేటాయించడం జరిగింది.దీన్ని ఆసరా చేసుకున్నరవి పేదలను మోసగించి తన పేరు మీద వ్రాయించుకోవడమే కాకుండా కాసులకు కక్కుర్తిపడి ఏకంగా ప్రభుత్వాన్నే మోసం చేశారు.ఈ మేరకు తహాశీల్దారు ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు క్రైంనెంబర్ 93/2024యు/సెక్షన్ 420 ఐపిసి ప్రకారం కేసు నమోదైంది.

## నిలిచిపోయిన ఎన్నికల కౌంటింగ్

*ఖమ్మంలీగల్, మార్చి28, ప్రభాతవార్త:-*

నగరంలో ఖమ్మం బార్ ఆసోసియేషన్ ఎన్నికల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాలు ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియనిలిపివేయబడింది. రాష్ట్ర బార్ కౌన్సిల్ తదుపరి ఉత్వర్వులు అందిన తర్వాత న్యాయవాదుల అందరి సమక్షంలో ఓట్ల లెక్కింపు నిర్వహించి,ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాసరావు తెలిపారు.

# ప్రముఖ జర్నలిస్ట్ "శ్యామ్"పై హత్యాయత్నం

## స్పందించిన మల్టిజోన్ ఐజి రంగనాథ్

## పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ విచారణ

## ఘటనలో నలుగురు రౌడీషీటర్లు

## హవేలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

క్రైం ఖమ్మం, మార్చి28, (ప్రభాతవార్త):- ప్రముఖ జర్నలిస్టు నల్లి శ్యామ్‌ప్రసాద్‌పై అర్థరాత్రి రౌడీ షీటర్ల ముసుగులో నలుగురు హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రభ దినపత్రికలో క్రైం రిపోర్టర్ గా పనిచేస్తున్న శ్యామ్ రాత్రి ఇంటికి వెళుతున్న సమయంలో కారుతో ఢీకొట్టి కత్తులతో పొడవడానికి యత్నించిన గద్దెల ప్రవీణ్ మరో నలుగురు రౌడీషీటర్లపై గురువారం ఖానాపురంహవేలి పోలీస్‌స్టేషన్‌లో శ్యామ్ ఫిర్యాదు చేశారు.శ్యామ్ చేసిన ఫిర్యాదుతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు.రౌడీముఖులను పాలేరు సమీపంలో పట్టుకున్న అనంతరం టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గద్దెల ప్రవీణ్ అనే వ్యక్తి బ్యాంకులను తప్పుదోవ పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న క్రమంలో గత కొంత కాలంగా వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.లోన్ కన్సల్టెంట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న శ్యామ్ వ్రాసిన వాటిపై పసిగట్టిన రౌడీముఖులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. గత 15 సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తున్న శ్యామ్ కొందరు దళారీల మోసాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తున్న క్రమంలో జీర్ణించుకులేని వారు ఎలాగైనా మట్టు పెట్టాలని ప్రయత్నించారు. ట్రాలీ క్రెడిట్ కన్సల్టెన్సీ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వీరు కొద్దిరోజుల క్రితం తాను నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యాలయానికి వచ్చి రుణం మంజూరుకు ఇప్పించాలని ఆశ్రయించారు.దీంతో శ్యామ్ వారి వద్ద ఉన్న డాక్యుమెంట్స్‌ను అడిగిన సందర్భంలో ఐడి,పాన్‌కార్డులు చూపెట్టారు.వాటిని పరిశీలించిన అనంతరం అవి నకిలీ పత్రాలు అని తెలడంతో పత్రికలో వార్త వ్రాసిన దానికి నిలిపివేయాలని క్రమంలో బేరసారాలకు దిగారు.దీనికి ఒప్పుకోకపోవడంతో గద్దెల



ప్రవీణ్‌కుమార్ మరికొందరు పెద్దపల్లి ప్రవీణ్‌కుమార్‌కు ఫోన్ చేసి తనను చంపుతామని ఎక్కడ ఉన్నావని బెదిరింపులకు గురిచేశారు.బుధవారం రాత్రి 11సమయంలో రావర్తినగర్ రమణగుట్ట వద్ద శ్రావణ్‌ను ఇంటి వద్ద దించి తాను నివశిస్తున్న ధంసలాపురం కొత్తకాలనీ ఇంటికి బయలుదేరాడు.ఈ క్రమంలో ద్విచక్రవాహనాన్ని అనుసరించు కుంటూ బ్రిడ్జిపై కారుతో ఢీకొట్టి చంపేందుకు యత్నించారు.కారు పక్కకు ఆపి వాహనం నుంచి క్రిందకు దిగిన గద్దెల ప్రవీణ్ కొంతమంది వాహనం నుంచి కింద పడేసి మొహంపై, చేతులపై దాడికి పాల్పడ్డారు.ఈ సందర్భంగా ధంసలాపురం బ్రిడ్జిక్రింద చిత్రీకరించేందుకు ప్రయత్నించి అది సాధ్యం కాకపోవడంతో కారు దిగి పరారయ్యారు.ఈ ఘటనపై మల్టిజోన్ ఐజి రంగనాథ్ స్పందించి వెంటనే ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను విచారణ చేపట్టమని ఆదేశించారు.శ్యామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖానాపురంహవేలి ఎస్సై పెంటారి సంతోష్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు.

## అక్రమార్కులపై అక్షర పోరాటం

### ఖమ్మం పోలీసులకు సెల్యూట్

### జర్నలిస్టు సంఘాలకు కృతజ్ఞతలు

క్రైం ఖమ్మం, మార్చి28, (ప్రభాతవార్త):- అక్రమార్కులపై అక్షరపోరాటం ఆగదు.వాస్తవాలను వెలికితీసి ప్రజలముందు ఉంచుతున్న పాత్రికేయులపై జరుగుతున్నదాడులు నిత్యకృత్యం ఎండనక, వాననక, రాత్రింబవళ్లు వృత్తినే దైవ ంగా భావిస్తూ జర్నలిస్టులుగా జీవితాలు కొనసాగిస్తూ కుటుంబాలపై ఆధారపడి ఉన్న వారి జీవనాధారంలో చివరకు దయనీయ పరిస్థితి నెలకొని ఉంది.తరచూ ఎక్కడో చోట వెలికితీసిన వాటిపై దాడులు జరగడం హత్యాయత్నాల్లో పాల్పడటం వంటి సంఘటనలపై జర్నలిస్టు కుటుంబాల్లో భయాందోళన నెలకొని ఉందనడానికి నిదర్శనం. గత 15ఏళ్లుగా వివిధ పత్రికల్లో క్రైం రిపోర్టర్‌గా పనిచేస్తున్న నల్లి శ్యామ్‌ప్రసాద్‌పై జరిగిన హత్యాయత్నాన్ని బట్టి చూస్తే విషిదమవుతుంది.అక్రమార్కులపై తీగ లాగి డొంక కదిలించి వివిధ కుంభకోణాలు సైతం బయటపెట్టడం జరిగింది.అక్రమాలపై అక్షర పోరాటం చేస్తున్న శ్యామ్‌ను బెదిరింపులకు గురిచేయడం దాడికి పాల్పడటం ఆరాచక శక్తుల వారికి తెరచాటు సహాయ సహకారాలు అందిస్తున్న శిఖండిలా తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తి శ్యామ్‌కాదు.నిజాలను నిర్భయంగా ఆధారాలతో సహా మరెంతో రెట్టింపుతో పరిశోధానత్మక కథనాలు అందిస్తున్న అతనిపై జరిగిన దాడికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జర్నలిస్టు సంఘాలు యూనియన్ నాయకులు పెద్దలు, పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు.ఈ ఘటనలో ఖమ్మం పోలీసులు సెల్యూట్ చేస్తూ కమీషనర్ సునీల్‌దత్ ఖమ్మంటౌన్ ఏసిపి ఎస్వీ రమణమూర్తి, ఖానాపురం ఎస్‌హెచ్‌వో భానుప్రకాష్ సమయస్ఫూర్తితో వ్యవహరించి సంఘటన జరిగిన పదినిమిషాల్లోపే అనుమానితుడి వాహనం, ఫోన్ నెంబర్ ఆధారంగా అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తనకు సహకరించిన వారికి శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అసైన్డ్ స్థలాలపై రెవిన్యూశాఖ కొరఢా

### సమరయోధులకు కేటాయించిన భూమి

### క్రయవిక్రయాలపై తహశీల్దార్ విచారణ

### 439మంది అసైన్డ్ భూముల గుర్తింపు

### నిరుపయోగ కట్టడాలు కూల్చివేత

రఘునాధపాలెం, మార్చి28, (ప్రభాతవార్త):-



స్వాతంత్ర్య సమరయోధులకు నిబంధనలు ప్రకారం గతంలో ఆసైన్డ్‌భూములను ప్రభుత్వం కేటాయించింది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన భూముల్లో ఇండ్లు కట్టుకొని నివశిస్తూ ఉన్నారు.సుమారు 25సంవత్సరాలుగా అసైన్ చేసిన స్థలాలు నిరుపయోగంగా ఉండటంతో వాటిపై గురువారం రెవిన్యూశాఖ కొరఢా ఝులిపించింది.ఖానాపురం,వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాల్లో సర్వేనెంబర్ 37లో స్వాతంత్ర్య సమరయోధులకు ఒక్కొక్కరికి 144చ.గజాలు చొప్పున 439 మందికి ప్రభుత్వ స్థలాన్ని ఆసైన్డ్ చేయడం జరిగింది.ఈ ప్రక్రియ 1997,2005 సంవత్సరాల్లో కేటాయించిన అసైన్డ్ చేసిన స్థలం నిరుపయోగంగా ఉండటంతో తిరిగి స్వాదీనం చేసుకున్నట్లు తహశీల్దార్ సిహెచ్.స్వామి తెలిపారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ఏ ఉద్దేశ్యంతో కేటాయించి ందో దాని ప్రకారమే హక్కుదారులు వినియోగించుకోవాల్సి ఉండగా ఇతరులకు అమ్ముకోవడానికి వీలున్నదని వివరించారు. దీనిలో భాగంగా రెవిన్యూ, మున్సిపల్



పోలీస్ అధికారులు సమన్వయంతో అట్టి స్థలాల్లో ఉన్న 20బేస్‌మెంట్లు,20షెడ్లను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ఒక వేళ ఈ స్థలాలపై అభ్యంతరాలు ఉన్నవారు తమ వద్ద ఉన్న ఒరిజినల్ పట్టాలతో ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్‌ని కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని సూచించారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా రవీందర్‌రావు

### -విధేయతకు పట్టం కట్టిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 28, (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా తక్కళ్లపల్లి రవీందర్‌రావును నియమిస్తూ పార్టీ అదిష్టానం ఆదేశాలు జారిచేసింది. నర్సంపేట డివిజన్‌లోని ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి రవీందర్‌రావు పత్రికా రంగంలో పనిచేస్తూనే 1999లో ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రోత్సాహంతో రాజకీయ అరంగేట్రం చేశారు. నాటి నుంచి నేటి వరకు రవీందర్‌రావు దొంతి మాధవరెడ్డి విధేయునిగా పార్టీలో పనిచేస్తున్నారు. ఖానాపురం సొసైటి చైర్మన్‌గా రెండు సార్లు పదవి చేపట్టిన రవీందర్‌రావు అదే ఖానాపురం మండల పరిషత్ అధ్యక్షునిగా ఐదేళ్ల కొనసాగారు. రాజకీయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని నియోజకవర్గ నాయకునిగా ఎదిగాడు. ప్రతి సారి జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఆయన దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ఎంతో కృషి చేశాడు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన సేవలను గుర్తించిన అదిష్టానం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడంతో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దొంతి మాధవరెడ్డి సహకారంతో రవీందర్‌రావు జిల్లా నాయకునిగా ఎదగడం ఎంతో హర్షనీయమని పలువురు అంటున్నారు.

## గీతాంజలి స్కూల్‌లో స్కాలర్‌షిప్ టెస్ట్

నర్సంపేట, మార్చి 28, (ప్రభాతవార్త

గీతాంజలి డిజి స్కూల్‌లో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల యొక్క ప్రతిభా పాటవాలను గుర్తించి స్కాలర్ షిప్ ఇవ్వటానికి, మెరిటోరియస్ విద్యార్థులను స్కాలర్ షిప్ టెస్ట్ వ్రాయడానికి ఆహ్వానిస్తున్నామని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుబ్బారావు తెలిపారు. స్కాలర్‌షిప్ పరీక్ష వివరాలు,ఈ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ మొత్తం ప్రవేశ రుసుము రూ.10,000 తగ్గింపు.3వ తరగతి నుండి 10వ తరగతి వరకు,టాప్ త్రీ విద్యార్థులకు 2014-2025 విద్యాసంవత్సరం స్కూల్ ఫీజులో మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది. పరీక్షలో 70% కంటే ఎక్కువ సాధించిన విద్యార్థులు స్కాలర్ షిప్ కోసం అర్హులవుతారు.ఫస్ట్ ప్రైజ్-స్కూల్ ఫీజులో 50%,10,000 అడ్మిషన్ ఫీజు, 2వ బహుమతి-స్కూల్ ఫీజులో 30%,10,000 ప్రవేశ రుసుము. 3వ బహుమతి-స్కూల్ ఫీజులో 20%,10,000 అడ్మిషన్ ఫీజు.పరీక్ష నిర్వహించే స్థలం గీతాంజలి డిజి స్కూల్, అయ్యప్ప ఆలయం ఎదురుగా,వరంగల్ రోడ్, నర్సంపేట. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి విద్యార్థి వివరాలను టైప్ చేసి సబ్మిట్ బటన్ నొక్కండి. పరీక్ష నిర్వహణ తేదీ మరియు సమయం 31 మార్చి, 2024 ఉదయం 9:00నుండి మధ్యాహ్నం 12.30వరకు నిర్వహించ బడును.ఫలితాలు విడుదల తేదీ ఏప్రిల్ 7, 2024(ఆదివారం) రిజిస్ట్రేషన్ కోసం 7780121736, 7732071452 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉప్పరపల్లి పాఠశాలకు ప్రథమ స్థానం

చెన్నారావుపేట, మార్చి 28, (ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్‌ఎం జయ తెలిపారు. ఇటీవలే ఆర్బిఐ అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ విధానంలో పలు అంశాలపై పోటీలు నిర్వహించిందన్నారు. ఇందులో పాల్గొన్న పాఠశాల విద్యార్థి వెల్దె ఆకాష్, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడని ఇందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు తమకు తెలపడం జరిగిందన్నారు. ఇందుకు గాను త్వరలోనే రూపాయలు 4వేలతో పాటు ప్రశంస పత్రాలు అందుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రథమ స్థానం పొందిన విద్యార్థి ఆకాష్‌కు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు మమతను జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి ఫోన్‌లో అభినందించిందన్నారు. అలాగే మరో రాత్రికి రాత్రే నేను మిలియనర్‌గా మారితే ఆ డబ్బును ఎలా వినియోగిస్తారు అనే అంశంపై 8వ తరగతి విద్యార్థిని కీర్తన ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు బహుమతిగా రూ.2వేలు అందుకోగా గైడ్ టీచర్‌గా వ్యవహరించిన మాధవిని అభినందించారన్నారు. కాగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు రావడం పట్ల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శేఖర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, సుందర్, మురళి, రవీందర్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, మార్చి 28, (ప్రభాతవార్త



మండలంలోని రెడ్లవాడ వాస్తవ్యులు నంకరబోయిన కేతమ్మ కుమారస్వామి కూతురు దివ్య-అనిల్ వివాహ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ ఎంపిపి ఆవుల చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మహిపాల్‌రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, రావుల రాజు, తదితరులు పాల్గొన్నారు.